## రాష్ట్ర ప్రభుత్వం పథకాలను సకాలంలో అమలు చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి




2లో...


# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

గురువారం 21, సెప్టెంబర్ 2023 16 పేజీలు


# వేలిముద్ర వేయాల్సిందే

రేషన్‌కు ఈ-కెవైసికి సర్కార్ ఆదేశం

ఈ-పాస్ యంత్రంతో కుటుంబ సభ్యుల వేలిముద్రల అప్‌డేట్

అనర్హుల వివరాల తొలగింపునకు చర్యలు

రేషన్ డీలర్ల ద్వారానే ప్రక్రియ అమలు

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త : రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకత కోసం రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపడుతుంది. ఇందులో భాగంగా పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం పంపిణీలో ఈ-కెవైసీ అమలుకు శ్రీకారం చుట్టింది. కార్డుదారుడితోపాటు కార్డులో పేరు ఉన్న ప్రతి ఒక్కరు రేషన్ దుకాణానికి వెళ్లి ఈ-కెవైసి సమర్పించాలని పౌరసరఫరాల శాఖ ఆదేశాలు జారీ చేసింది. కుటుంబసభ్యులందరు రేషన్ దుకాణాలకు వెళ్లి వేలిముద్ర వేసి ఈ-కెవైసి సమర్పిస్తేనే బియ్యం పంపిణీ చేయనున్నారు. నిరుపేదల ఆకలి తీర్చేందుకు చౌకధరల దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న రేషన్ కోటా దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.



2 లో..

## సవాళ్లను ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలి

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

రాజన్న జోన్ డిఐజి కే.రమేష్ నాయుడు

కరీంనగర్ క్రైమ్ ప్రభాతవార్త: విధి నిర్వహణ సందర్భంగా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని రాజన్న జోన్ డిఐజి కే.రమేష్ నాయుడు అన్నారు. ఎలాంటి సవాళ్ల ఎదురైన సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మానసికంగా, శారీరకంగా సంసిద్ధంగా ఉండాలని చెప్పారు. బుధవారం కరీంనగర్‌లోని రూరల్ ఏసీపీ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఏసీపీ కరుణాకర్‌రావు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.



2వ పేజీలో...

## ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ సైకిల్ ర్యాలీ

రాబోయే ఎన్నికలలో వంద శాతం ఓటింగ్ జరగాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

కరీంనగర్ ప్రభాతవార్త: ప్రజాస్వామ్య పరిరక్షణకోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని రాబోయో ఎన్నికలలో శతశాతం ఓటింగ్ జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు.



2లో...

## పట్టణాభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు



2లో...

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం కార్పొరేషన్ పరిధిలో పట్టణ అభివృద్ధికి చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

రామగుండం కార్పొరేషన్ విధులపై అధికారులతో సమీక్ష

# అక్కడ సేవలు.. ఇక్కడ తాళాలు

- అంగన్‌వాడీ కేంద్రాల్లో అందని పౌష్టికాహారం - పస్తులుంటున్న తల్లులు, చిన్నారులు
- అధికారుల పర్యవేక్షణ లోపం - సమ్మెకు బాట అంటున్న అంగన్‌వాడీ టీచర్లు
- ఒక సెక్టార్‌లో విధులు, మరో సెక్టార్‌లో సమ్మె



**కోనరావుపేట, ప్రభాతవార్త:** పౌష్టికాహారం కేంద్రాలుగా విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలకు కొద్ది రోజులుగా తాళాలు దర్శనమిస్తున్నాయి. గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు, కిశోర బాలికలకు పౌష్టికాహారం అందకా ఇబ్బందులు పడుతున్నారు. తమ న్యాయమైనా డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీ టీచర్లు సమ్మెబాట పట్టారు. అయితే వేములవాడ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల కోనరావుపేట మండలంలో రెండు సెక్టారులు ఉన్నాయి. ఈ సెక్టారులో 42 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఒకటి కోనరావుపేట సెక్టార్ కాగా, మరోకటి ధర్మారం సెక్టారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్‌లు తమ న్యాయమైనా డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లెందుకు విధులను బహిష్కరించి, సమ్మె పోరుకు దిగారు. ఇదంతా మంచిగా ఉన్నప్పటికి, ఒక సెక్టార్‌లో గల అంగన్‌వాడీ కేంద్రాలకు తాళాలు వేసి, సమ్మెకు దిగారు, మరో సెక్టార్‌లో విధులు నిర్వహిస్తూ, ప్రభుత్వం అందించే పౌష్టికాహారం సమయానికి అర్హులైనా వారందరికి అందజేస్తూ, సమ్మెకు దూరంగా ఉన్నారు. ధర్మారం సెక్టార్ పరిధిలో ధర్మారం, నిజామాబాద్, మల్కపేట, కనగర్తి, సుద్దాల, పల్లిమక్త, మంగళ్లపల్లి, రామన్నపేట, నాగారం, మర్తనపేట, కొలనూర్ గ్రామాల్లో కేంద్రాలుండగా, కోనరావుపేట సెక్టార్ పరిధిలో కోనరావుపేట,శివంగాళపల్లి, ఎగ్లాస్‌పూర్, మరిమడ్ల, నిమ్మపల్లి, వట్టిమల్ల, బావుసాయిపేట, మామిడిపల్లి, కొండాపూర్, వెంకట్రావుపేట గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ధర్మారం సెక్టార్ పరిధిలో గల పూర్తి స్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాలకు తాళాలు వేయగా, కోనరావుపేట సెక్టార్ పరిధిలో కొన్ని గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు సైతం తాళాలు వేసినారు. మరో పక్కా ఉన్నతాధికారులు మాత్రం కేంద్రాలను ఎప్పటిలాగా నిర్వహణ చేపట్టాలనీ ఖచ్చితమైనా ఆదేశాలు జారీ చేసినప్పటికి, వాటిని భేఖాతర్ చేస్తూ సమ్మె బాట పట్టినారు. వీటి నిర్వహణ బాధ్యత అంతా ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పై ఉన్నప్పటికి, వారు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలను తావిస్తుంది.ఆరోగ్య వంతమైనా సమాజం కోసం ప్రభుత్వం పాటుపడుతుంటే, మరో పక్కా డిమాండ్‌ల సాధన కోసం అంగన్‌వాడీ టీచర్లు సమ్మె బాట పట్టడంతో బాలింతలు, గర్భిణులు, చిన్నారులు, కిశోర బాలికలు అందే పౌష్టికాహారం పూర్తిగా నిలిచిపోయింది. అక్కడక్కడ కేంద్రాలను అధికారులు తెరిచినప్పటికి, పూర్తి స్థాయిలో సేవలు అందడం లేదు. కాగా కొన్ని గ్రామాల్లో పౌష్టికాహారం అందగా,మిగితా గ్రామాల్లో పది రోజులుగా పౌష్టికాహారం పంపిణీ జరగకపోవడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 580 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, 80 కేంద్రాలు మాత్రమే విధుల్లో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్పందించి పాలు, గుడ్లు, అన్నం, పప్పు,కురుకురే రోజు అందేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### పట్టణాభివృద్ధి పనులు

# త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు

మొదటి పేజీ తరువాయి..



బుధవారం రామగుండం పట్టణంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి మున్సిపల్ కార్యాలయంలో పట్టణ అభివృద్ధికి సంబంధించి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రామగుండం పట్టణంలో అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యే విధంగా అధికారులు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యత అభివృద్ధి కార్యక్రమాల అమలులో అలసత్వం వహించే కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో అనధికారికంగా జరిగే నిర్మాణాలపై ఎప్పటికప్పుడు నూతన చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. రామగుండం పట్టణ పరిధిలో సొంత ఆదాయం పెంచుకునే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గోదావరి బ్రిడ్జిపై గణేష్ నిమజ్జనానికి చేసే ఏర్పాట్ల ప్రణాళికను రామగుండం సిపి రెమా రాజేశ్వరీ, డిసిపి వైభవ్‌గైక్వాడ్, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రామగుండం నగర కమీషనర్ సిహెచ్.నాగేశ్వర్, రామగుండం తహశీల్దార్ కుమారస్వామి, ఈఈ సుచరణ్, డిసి త్రయంబకేశ్వర్ రావు, ఆర్‌ఓ రాజలింగు, డిఈలు, ఏఈలు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం పథకాలను సకాలంలో అమలు చేయాలి

మొదటి పేజీ తరువాయి..




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా సకాలంలో అమలు పరచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి అన్నారు.రాష్ట్ర సచివాలయ నుండి సంబంధిత శాఖల ముఖ్య అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్‌లు,ఆయా శాఖాధికారులతో పంట రుణాలు, ఎరువులు,జివో 58,59,గృహలక్ష్మి,ఆసరా ఫించన్లు,ఎస్‌డబ్లూ ఇళ్ల స్థలాల పంపిణీ,పంచాయతీ భవనాల నిర్మాణాలు,తెలంగాణకు హరితహారం, ఆయిల్‌ఫామ్ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమం లక్ష్యానికి మించి ప్రగతి సాధించినందుకు కలెక్టర్లను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులను ప్రోత్సహిస్తున్నామని,ప్రస్తుతం సోయా,మొక్కజొన్న సాగు చేస్తున్నారని, అక్టోబర్ రెండవ వారంలో పంట కోతలు పూర్తయిన తర్వాత ఆయిల్ ఫామ్ సాగు చేపడతామని,జగిత్యాల రూరల్,గొల్లపల్లి, రాయికల్, బుగ్గారం, తదితర గ్రామాల్లోని రైతులను ప్రోత్సహిస్తూ,లక్ష్యాన్ని అక్టోబర్ మూడవ వారంలో పూర్తి చేస్తామని తెలిపారు.అనంతరం అధికారులతో మాట్లాడుతూ పంట రుణాలు మాఫీ రైతుల ఖాతాలలో జమ వివరాలను పరిశీలించాలని అన్నారు.ఆసరా పెన్షన్ల లబ్దిదారులు మరణించినట్లు అయితే వారి స్థానాలకు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పంచాయతీ భవన నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. మండల వ్యవసాయ అధికారులు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్, జిల్లా వ్యవసాయ అధికారి నరేష్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేష్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్,జిల్లా అటవీ అధికారి, ఎల్డిఎం, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ సైకిల్ ర్యాలీ

మొదటి పేజీ తరువాయి..



బుధవారం ఓటరు అవగాహనలో భాగంగా వి విల్ ఓట్ ఫర్ షూర్ నినాదంతో అంబేద్కర్ స్టేడియం నుండి కేబుల్ బ్రిడ్జి వరకు నిర్వహించిన సైకిల్ ర్యాలీ 2023లో సిపి, ఎసీఎల్పి ఇతర జిల్లా అధికారులు, సైకిల్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి పాల్గొన్నారు. కరీంనగర్ ఆర్డిఓ, టౌన్ ఎసీపీ తదితరులు జెండా ఊపి ర్యాలిని ప్రారంభించగా స్టేడియం నుండి కలెక్టరేట్, కమాన్ చౌరస్తా, హౌజింగ్ బోర్డు కాలని మీదుగా కేబుల్ బ్రిడ్జి వద్దకు చేరుకున్నారు. జిల్లాలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో శతశాతం ఓటింగ్ జరగాలనే ఉద్దేశ్యంతో సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగిందని, ఓటు హక్కును అందరు సద్వినియోగం చేసుకోవాలని, రాజ్యాంగం ద్వారా కల్పించబడిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం గురించిన సందేశాన్ని ప్రతి ఒక్కరు మరికొందరికి తెలియపరచి త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికలలోన శతశాతం ఓటింగ్ జరిగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపి సుబ్బారాయుడు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా ముఖ్యమైనదని, ప్రతి ఒక్కరు వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం మూలాన రాబోయే 5 సంవత్సరాల భవిష్యత్తును మనం నిర్ణయించుకోగలుగుతామని పేర్కొన్నారు. ఓటు అనేది చాలా ప్రధానమైనది దానిని సద్వినియోగం చేసుకోవాల్సిన హక్కు ప్రతి ఒక్కరిపై ఉంటుందని అన్నారు. అంతకుముందు స్వచ్ఛహి సేవా పోస్టర్‌కు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, స్వీప్ నోడల్ అదికారి బి.రవీందర్, కరీంనగర్ ఆర్డిఓ కే.మహేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి, క్రీడల అభివృద్ధి అధికారి రాజవీర్, డిఆర్డిఓ శ్రీలత, ఎస్బిఎం కిషన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వేలిముద్ర వేయాల్సిందే

మొదటి పేజీ తరువాయి..

లబ్దిదారుల వేలి ముద్రలు సేకరించి ఈ-కెవైసి పునరుద్ధరించాలని ఆదేశాలు జారీ చేసింది. డీలర్లు తమ పరిధిలోని కార్డుదారులకు సమాచారం అందించి ఒకేసారి కుటుంబసభ్య ్యలంతా వచ్చి వేలిముద్రలు వేసుకొని ఈ-కెవైసి పునరుద్ధరించుకునేలా చూడాలని పౌరసరఫరాల శాఖ మార్గదర్శకాలను విడుదల చేసింది. జిల్లావ్యాప్తంగా సుమారు వారం రోజులుగా రేషన్ దుకాణాలలో ఈ-కెవైసి ప్రక్రియ నడుస్తోంది.

**ఈ కెవైసీ నమోదు ఇలా..** రేషన్‌కార్డు కలిగిన కుటుంబ యజమానితో పాటు కార్డులో ఉన్న కుటుంబ సభ్యులంతా సమీప చౌకధరల దుకాణానికి వెళ్లి ఈ-పాస్ యంత్రంలో వేలి ముద్రలు వేయాలి. వేలిముద్ర వేయగానే రేషన్‌కార్డు నెంబర్‌తోపాటు సభ్యుల ఆధార్ నెంబర్ చూపిస్తుంది. వీటిని సరిచూసిన తర్వాత ఆకుపచ్చ రంగు వెలిగి సదరు సభ్యుల కెవైసి పునరుద్ధరణ జరుగుతుంది. ఒకవేళ ఈ-పాస్ య ంత్రంలో ఎరుపురంగు వెలిగితే సదరు వినియోగదారుని రేషన్‌కార్డు, ఆధార్ సరిపోల్చలేమంటూ రిజెక్ట్ సూచిస్తుంది. దీంతో ఒక యూనిట్ రేషన్ కార్డు నుంచి తొలగింపునకు గురవుతుంది. రేషన్ కార్డులో ఎంత మంది పేర్లు ఉంటాయో వారంతా చౌకధరల దుకాణానికి ఈ-కెవైసి కోసం ఒకేసారి వెళ్లాల్సి ఉంటుంది. ఒకవేళ ఒకరిద్దరు గైర్హాజరైతే వారు కుటుంబం నుంచి దూరం అయ్యారని గుర్తిస్తూ అందుబాటులో ఉన్న వ్యక్తుల ఈ-కెవైసిని పరిశీలిస్తారు. ఈ ప్రక్రియలో గైర్హాజరైన యూనిట్ల వివరాలు ఈ-పాస్ యంత్రంలో నమోదై ఉంటాయి. తర్వాత యూనిట్లను తొలగిస్తారు.

**ఆధార్‌కార్డు అప్‌డేట్ అయితేనే...** లబ్దిదారుని ఆధార్‌కార్డు అప్‌డేట్ పూర్తయితేనే కార్డులో పేరు కొనసాగుతుంది. లేనిపక్షంలో కార్డు నుంచి లబ్దిదారుని పేరు తొలగించనున్నారు. కెవైసి పునరుద్ధరణకు పౌరసరఫరాల శాఖ చర్యలు ప్రారంభించింది. ఇప్పటికే రేషన్ డీలర్లకు కెవైసి పునరుద్ధరణ గురించి ఈ-పాస్ య ంత్రంపై అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టింది. కెవైసి పునరుద్ధరణకు రేషన్ దుకాణాలకు వెళ్లి ఈ-పాస్ యంత్రంపై వేలిముద్ర సమర్పించాలి. ఈ-పాస్ యంత్రాలలో ఈ -కెవైసి అనే కొత్త అప్లికేషన్‌ను అందుబాటులో ఉంచారు. లబ్దిదారు రేషన్ దుకాణానికి కార్డు నెంబర్, ఆధార్ నెంబర్ సమర్పించాలి. ఈ ప్రక్రియలో అర్హులైన వారిపేర్లు కార్డులో ఉంచి కెవైసి సమర్పించని వారి పేర్లు తొలగించనున్నారు. కొంత మంది వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు ఇళ్లకే పరిమితమై న నేపథ్యంలో అలాంటి వారి కోసం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. కెవైసి ప్రక్రియ పూర్తయితే కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో కొత్తవారి పేర్ల నమోదుకు అవకాశం లభిస్తుంది.

**డీలర్లకు తలనొప్పి...** రేషన్ కార్డుకు ఈ-కెవైసి అనుసంధానం రేషన్ డీలర్లకు తలనొప్పిగా మారనుంది. రేషన్‌కార్డులో ఉన్న ప్రతి ఒక్కరి వేలిముద్ర సేకరించాలంటే ఇబ్బందులు తలెత్తనున్నాయి. అయితే ఒక్కో కార్డులో ఒకరి నుంచి ఎనిమిది వరకు కూడా కుటుంబ సభ్యులున్నారు. వీరందరి వేలిముద్రలు సేకరించాలంటే డీలర్లపై అదనపు భారం పడనుంది.

## సవాళ్లను ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి..

తొలుత వారి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎసీపీ కార్యాలయంలోని వివిధ రకాల రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, ఆవరణను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వివిధ రకాల ఆందోళనల సందర్భంగా పరిసర ప్రాంతాల్లోని పరిస్థితులను గమనించాలని చెప్పారు. వివిధ రకాల పని విభాగాల గురించి అడిగారు. పెండింగ్ కేసుల సంఖ్యను, అసాంఘిక కార్యకలాపాలను తగ్గించే దిశగా ఎప్పటికప్పుడు విచారణ చేపట్టేలా విధుల నిర్వహణ ఉండాలన్నారు. కరీంనగర్ పోలీసుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు, రూరల్ ఏసీపీ టి.కరుణాకర్‌రావు, ఇన్‌స్పెక్టర్లు ఇంద్రసేనా రెడ్డి(తిమ్మాపూర్), రవీందర్(చొప్పదండి), రాజ్‌కుమార్(మానకొండూర్), ప్రదీప్(కరీంనగర్ రూరల్), పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**- ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ 4వ వార్డుకు చెందిన నాయకులు పసుపులేటి పుల్లయ్య,రాంబాబు ఆధ్వర్యంలో వారి మిత్రులు,అనుచరులు 150 మంది బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ ప్రజలకు సంక్షేమ పథకాలుతో భరోసా ఇచ్చారని,జగిత్యాలను జిల్లాగా చేసి,మెడికల్ కాలేజి ఏర్పాటు చేసిన ఘనత కెసిఆర్‌దే నన్నారు. గత నాయకులు ఎందుకు జిల్లా చేయలేదని,మెడికల్ కాలేజి ఎందుకు తీసుకురాలేదని,500 కోట్లతో మెడికల్ కాలేజి పనులు జరుగుతున్నాయని,బిజెపి అంటే భారతీయ జుటా పార్టీ అని అన్నారు.కాంగ్రెస్ 6 గ్యారంటీలు చెప్తున్నారు అని,అవి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు.అతిపెద్ద డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణం జగిత్యాలలో నేడు పూర్తి కావచ్చిందని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లపై బ్యాంక్‌లు ఇచ్చిన రుణాలు 4 వేల కోట్లను కెసిఆర్ ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు.జగిత్యాల చుట్టూ పార్కులు, మార్కెట్‌లను అభివృద్ధి చేస్తున్నా మన్నారు.అన్ని వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అన్ని ముఖ్య పండుగలు ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్నామని అన్నారు.గురుకుల పాఠశాల ఏర్పాటుతో నాణ్యమైన విద్య,కాంగ్రెస్ వస్తే కరెంటు,కళ్యాణలక్ష్మి,24 గంటల కరెంటు ఖతం అని అన్నారు.పాత కొత్త అనే తేడా లేకుండా అందరూ కలిసి పార్టీ పటిష్టానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు,కౌన్సిలర్ క్యాదాసు నవీన్,కూతురు రాజేష్,సోషల్ మీడియా అధ్యక్షులు అలిశెట్టి వేణు,నాయకులు గుమ్మడి సత్యం,వల్లేపు మొగిలి,రంగు మహేష్,కచ్చు హరీష్,పట్టణ యూత్ అధ్యక్షులు కత్రోజ్ గిరి,తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

**-ఎంపిపి కొల జమున**

సారంగాపూర్,ప్రభాతవార్త :

అధికారులు,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపిపి కొల జమునశ్రీనివాస్ అన్నారు.మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిపి కొల జమున అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా జెడ్పిటిసి మెడిపల్లి మనోహర్‌రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ మండలాన్ని జిల్లాలో ఆదర్శ మండలంగా పేరు తెచ్చేందుకు అందరూ కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా సభ్యులు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. అర్పపల్లి గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు 15 రోజుల పాటు సెలవులో వుంటే విద్యార్థులకు ఆ సబ్జెక్టులో వెనకబడి పోతున్నారన్నారు.యూరియా కొరత ఆయా గ్రామాల్లో ఉందని విండో చైర్మన్ నర్సింహారెడ్డి, రేచపల్లి ఎంపిటిసి లావణ్య అన్నారు.అధికారులు స్పందించి యూరియా కొరత లేకుండా చూడాలని అన్నారు.పలువురు సభ్యులు అడిగిన సమస్యలకు అధికారులు



సమాధానమిచ్చారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తఫాజుల్ హుస్సేన్, ఎంపిడివో రాజేంధర్,ప్రజాప్రతినిధులు,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నాటు బాంబుల ముడిసరుకు సరఫరా ముఠా పట్టివేత

**-హైదరాబాద్ టూ కోనరావుపేటకు సరఫరా**

**-10 కిలోల ముడిసరుకు స్వాధీనం**

**-ఐదుగురి సభ్యులను అరెస్ట్ చేసిన పోలీస్‌లు**

**-విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించిన సీఐ కిరణ్‌కుమార్**

కోనరావుపేట,ప్రభాతవార్త





నాటు బాంబులను తయారు చేసేందుకు కావాల్సిన ముడిసరుకు పంపిణీ చేసే ముఠాను పట్టుకున్నట్లు చందుర్తి సీఐ కిరణ్‌కుమార్ వివరించారు. బుధవారం కోనరావుపేట పోలీస స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పట్టుకున్న ముఠా ను ప్రవేశపెట్టి, వివరాలను వెల్లడిం చారు. ఈ నెల 6న ధర్మారం గ్రామానికి చెందిన పిట్టల రాజలింగం ఇంట్లో 80 నాటు బాంబులు అటవీ జంతువులను సంహరించేందుకు ఉపయోగించే వాటిని పట్టుకున్నామన్నారు. నాటు బాంబుల తయారీని పూర్తిగా నిర్మూలించాలని జిల్లా ఎస్పీ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు ఎస్సై అంజనేయులు నేతృత్వంలో పోలీస్ టీం విచారణ వేగవంతం చేసిందన్నారు. కామారెడ్డి జిల్లా మానేపల్లి చంద్రకళ అనే మహిళ ముడిసరుకు తీసుకవచ్చి, రాజలింగంకు విక్రయించడం జరిగిందన్నారు. చంద్రకళకు ముడి సరుకు ఎక్కడి నుంచి వస్తుందనీ ఆరా తీయడంతో హైదరాబాద్‌కు చెందిన జగదీష్ నుంచి కొనుగోలు చేసి, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, కోనరావుపేట గ్రామాల్లో ఉన్న వేటగాళ్లకు సరఫరా చేస్తుందన్నారు. అదేవిధంగా జగదీష్‌కు హైదరాబాద్‌లోని బేగంబజార్‌లోని నారాయణ దాస్ అనే వ్యాపారం చేసుకునే ముసుగులో ముడిసరుకును సరఫరా చేస్తున్నాడనీ అన్నారు. నారాయణదాస్ సహకరించే విఠల్ ద్వారా ఈ ముడిసరుకును సరఫరా చేస్తున్నాడని అన్నారు. పొటాషియం,బాస్పరం, అమోనియా నైట్రైడ్‌ను అధిక లాభాలు వస్తాయని విక్రయిస్తున్నాడని అన్నారు.ఒకరి నుంచి ఒకరికి చైన్ సిస్టం ద్వారా కోనరావుపేటకు ముడిసరుకు సరఫరా చేయడం జరిగిందన్నారు. వాటిని ఇక్కడ ఆ ముడిసరుకుతో నాటు బాంబులను తయారు చేసి, పంట పొలాల వద్ద అటవీ జంతువులను వేటాడుతున్నారని అన్నారు. నాటుబాంబుల తయారికి ముడిసరుకు సరఫరా చేసిన, నారాయణదాస్, జగదీష్, విఠల్, పిట్టల రాజలింగం, చంద్రకళలను అరెస్ట్ చేయడంతో పాటు 10 కిలోల ముడిసరుకు, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ ముఠాను పట్టుకున్నా ఎస్సై అంజనేయులు, కానిస్టేబుల్ దండు నరేష్,నవీన్,తిరుపతి, బాలనర్సయ్యలను సీఐ కిరణ్‌కుమార్ అభినందించారు.

# రెండు గ్రామాల్లో కాంగ్రెస్ ప్రచారం

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని కొండపల్కల, ఊట్కూరు గ్రామాలలో బుధవారం కాంగ్రెస్ పార్టీ గడపగడప కార్యక్రమంలో భాగంగా డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ప్రచారం చేపట్టారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తామని కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కవ్వంపల్లి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



# అక్రమ టేకు కలప పట్టివేత

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం కొత్తపేట గ్రామ శివారులో అక్రమంగా నరికి, నిల్వ ఉంచిన టేకు కలపను బుధవారం అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు 50 దుంగలను సమీప అటవీ ప్రాంతంలో నరికి నిల్వ ఉంచగా, అందిన సమాచారం మేరకు డిప్యూటీ రేంజర్ రాఘవేంద్ర రావు, బీట్ ఆఫీసర్ బాలక్రిష్ణ సంఘటన స్థలానికి చేరుకొని, టేకు కలపను మల్యాలకు తరలించారు. ఈ కలప విలువ 65వేల రూపాయల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. పట్టుకున్న కలపను జగిత్యాల జిల్లా కల్లెడ డిపోకు తరలిస్తామని అధికారులు తెలిపారు. అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో విలువైన టేకు కలప హద్దులు దాటుతుంది.

# విద్యుత్ మోటార్ల చోరీ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామ శివారులో గసికంటి రాములు, తాళ్లపల్లి గంగారాం అనే రైతులకు చెందిన రెండు విద్యుత్ మోటార్లు అపహరణకు గురయ్యాయి. గ్రామ శివారులో ఎల్లంపల్లి కాలువకు మోటార్లను బిగించి, పొలంను పారిస్తుండగా, గుర్తు తెలియని దొంగలు మోటార్లను ఎత్తుకెళ్లారు. అలాగే జోగాపూర్ గ్రామానికి చెందిన మరో రైతు విద్యుత్ మోటార్ కూడా అపహరణకు గురైనట్లు బాధితులు తెలిపారు. ఈ సంఘటనపై బాధితులు చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# భర్త, అత్త, మామల వేధింపులతో వివాహిత ఆత్మహత్య

కథలాపూర్, ప్రభాతవార్త

ప్రేమించి పెళ్లి చేసుకొని అదనపు కట్నం కావాలంటూ భర్త, అత్త మామల వేధింపులు భరించలేక మంగళవారం రాత్రి మండలంలోని దూలూర్ గ్రామంలో దీప (22)నే వివాహిత ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం గత నాలుగు సంవత్సరాల క్రితం కోరుట్లకు చెందిన దీప, కథలాపూర్ మండలంలోని దూలూర్ గ్రామానికి చెందిన ప్రదీప్ (25) అనే వ్యక్తితో ప్రేమ వివాహం జరిగింది. అదనపు కట్నం తీసుకురావాలని భర్త, అత్తమామలు తీవ్రంగా వేధించడంలో మానసికంగా కృంగి పోయి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి కుటంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వివరించారు. మృతురాలికి ఒక కుమార్తె ఉంది.

# విష జ్వరంతో యువకుడు మృతి

**-ముప్పిరితోటలో విషాధచాయలు**

ఎలిగేడు,ప్రభాతవార్త :



విధి ఆ కుటుంబాన్ని కాటేసింది మూడు నెలల క్రితం తండ్రి శ్రీనివాస్ క్యాన్సర్‌తో మృతి చెంది ఆ దు:ఖం నుండి కోలుకోక ముందే విష జ్వరంతో కెక్కెర్ల జితేందర్ 19 విషజ్వరంతో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాధచాయలు అలుముకున్నాయి. బంధువుల కథనం ప్రకారం మృతునికి రెండు రోజుల నుండి జ్వరం రావడంతో కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయగా తెల్లరక్త కణాలు తగ్గి మృతి చెందినట్లు తెలిపారు. తండ్రి కొడుకులు మృతి చెందడంతో ఆ కుటుంబానికి తీరని శ్లోకాన్ని మిగిలించింది. చదువుకుంటూ కూలి పనికిపోయి ఆ కుటుంబానికి ఆసరాగా ఉంటున్న యువకుడు మృతి చెందడంతో ఆ తల్లి బాధ వర్ణనాతీతం తండ్రి కొడుకు మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

# పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ కేసీఆర్ కానుక

**-మంత్రి కొప్పుల ఈశ్వర్**

పెగడపల్లి - ప్రభాతవార్త :

పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ కేసీఆర్ కానుక అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు, మండల పరిషత్ కార్యాలయంలో 63 మందికి కళ్యాణ లక్ష్మీ చెక్కులు, 47 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి ఈశ్వర్ బుధవారం పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్ రావు, ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, సహకార సంఘం అధ్యక్షులు వోరుగంటి రమణరావు, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, తహసీల్దార్ ఎంఎ ఫరూఖ్, ఎంపిడివో పుల్లయ్య, ఎంపివో మహేందర్, నయాబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ శ్రీనివాస్,



జూనియర్ అసిస్టెంట్ రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## మృతుల కుటుంబాలకు పరామర్శ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన గడెల అశోక్ తల్లి రాజవ్వ, పిల్లి గంగాధర్ కూతురు దీపిక, మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన పెరుమాండ్ల శ్రీనివాస్‌గౌడ్, యూసుఫ్‌నగర్‌కు చెందిన గడ్డం సాయిరెడ్డిలు పలు కారణాలతో మృతి చెందారు. వారి కుటుంబాలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు నయీం, నర్సయ్య, విజయ్, అంజిరెడ్డి, పుల్లారెడ్డి, విష్ణు, లింబాద్రి తదితరులున్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనం చెల్లించాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన గౌరవ వేతనం రూ.3వేలను వెంటనే ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త నిరసన సమ్మె చేపట్టినట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు అన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ఫ్స్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 3వేలతో పాటూ పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల మెస్ చార్జీలను చెల్లించాలన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారుల సక్షంలో సమీక్ష నిర్వహించి, జూలై నెల నుండి అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన విధంగా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునుగోడు హన్మంతు, దశరథం, భాగ్య, పద్మ, రజియా, లక్ష్మీ, నర్సు, మహేష్‌లతో పాటూ మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో ద్వారా గొర్రెల పెంపకంకు రూ. 34 లక్షల రుణాల పంపిణీ

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల సింగిల్ విండో పరిధీలోని మల్యాల, సర్వపూర్, ముత్యంపేట గ్రామాలకు చెందిన ముగ్గురు రైతులకు గొర్రెల పెంపకం కొరకు రూ. 34 లక్షల రుణాలను చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సీఈవో మిట్టపల్లి గోవర్ధన్, రైతులు పాల్గొన్నారు.

## బెహరైన్‌లో వినాయక చవితి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పద్మశాలీ సమాజ్ బహరైన్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను మహారాష్ట్ర కల్చరల్ హాల్ మనామాలో ఘనంగా నిర్వహించారు. బహరైన్‌లో నివసిస్తున్న పద్మశాలీలంతా కుటుంబ సమేతంగా హాజరై వినాయకుని పూజ, సాంస్కృతిక, భజన కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిపారు. ఈ వేడుకల్లో గౌరవ, అధ్యక్షుడు అల్లె గంగాధర్, వేముల కృష్ణ, నాయకులు గంగుల సుదర్శన్, యేముల సుధాకర్, బాలె శ్రీనివాస్, మెరుగు శ్రీనివాస్, కృష్ణహరి, గంగాధర్, సత్యనారాయణ, మధుకర్, శ్యామ్‌ప్రసాద్, వంశీ, శంకర్, పరమేశ్వర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల వెన్నంటే ఎల్లప్పుడూ హెచ్‌ఎంఎస్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికుల వెన్నంటే ఎల్లప్పుడూ హెచ్‌ఎంఎస్ యూనియన్ ఉంటుందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గని కార్మికులను ఆయన బుధవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం యూనియన్‌లో చేరిన పలు కార్మికులకు యూనియన్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కుల నారాయణ, కయ్యూం, కుమారస్వామి, దావు రమేష్, కిరణ్, సహదేవ్, నర్సింగ రావు, నజీర్, శ్రీధర్ తదితరులున్నారు.

## సిపిఆర్‌ఎంఎస్ హెల్త్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సిపిఆర్‌ఎంఎస్ సంబంధించిన మెడికల్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని ఆర్జీ 1 అధికార ప్రతినిధి, ఎజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ తెలి పారు. గతంలో సిపిఆర్‌ఎంఎస్ హెల్త్ కార్డు తీసుకొని వారు ఇప్పటి వరకు ఉద్యోగ పదవీ విరమణ పొందిన వారు దరఖాస్తులను 2023 డిసెంబర్ 31లోపు తమ గనులు, డిపార్ట్ మెంట్‌లలో సమర్పించాలని సూచిం చారు. పథకం ద్వారా 40వేలు చెల్లించి సభ్యత్వం తీసుకొనే సదుపాయం ఉందని, పథకంలో చేరడం ద్వారా విశ్రాంత ఉద్యోగికి, అతని జీవిత భాగస్వామికి కంపెనీతో ఒప్పందం చేసుకున్న కార్పొరేట్ ఆసుపత్రుల్లో రూ.8లక్షల వరకు నగదు రహిత ఆరోగ్య సేవలు పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని పదవీ విరమణ పొందిన ప్రతీ ఒక్క ఉద్యోగి తప్పక వినియోగించుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం గని సంక్షేమాధికారులను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని సూచించారు.

## ధనలక్ష్మీకి విద్యారత్న పురస్కారం

కోరుట్ల, ప్రభాతవార్త



గత 50సంవత్సరాల నుండి విద్యారంగంలో విశిష్ట సేవలు చేస్తూ ఎంతో మంది విద్యార్థుల భావి జీవితాలను తీర్చిదిద్దిన కోరుట్ల ప్రగతి హైస్కూల్ కరస్పాండెంట్ తంగళ్లపల్లి ధనలక్ష్మికి తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు వెలుగు సాహితి వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ హైదరాబాద్ వారు తెలుగు, వెలుగు విశిష్ట సేవా రత్న జాతీయ పురస్కారాన్ని త్యాగరాజ రాష్ట్ర సభలో అందజేశారు. అవార్డు అందుకున్న ధనలక్ష్మి మాట్లాడుతూ ఈ పురస్కారం రావడం చాల సంతోషంగా ఉందని, దీని వల్ల విదా ్యరరంగంలో ఇంకా భాద్యత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కటుకం రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ తంగళ్లపల్లి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- సీఐ జగదీష్**

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండలంలోని మొట్లపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి సుల్తానాబాద్ సీఐ జగదీష్,ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామగుండం పోలీస్ కళాబృందం చే గ్రామ ప్రజలకు అవగాహన ప్రదర్శన నిర్వహించారు. సాంఘిక దురాచారాలు,సైబర్ నేరాలు,బాల్యవివాహాలు,మూఢ నమ్మకాలతో పాటు వివిధ చట్టాలపై ప్రజలను చైతన్యం చేశారు. ఈ సందర్భంగా సీఐ జగదీష్,ఎస్సై శ్రీనివాస్‌లు మాటాల్డఉతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని,శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. గ్రామంలో యువత మత్తు పానీయాల అలవాటై జీవిఆలను విచ్ఛినం చేసుకోకుండా తల్లి దండ్రుల పేరు ప్రతిష్ఠలకు భంగం వాటిల్లకుండా సక్రమంగా చదువుకు ఉన్నత స్థాయికి ఎదిగి కన్నవారికి ఉన్న ఊరికి మంచి పేరు తీసుకురావాలన్నారు. గ్రామంలో వృద్ధుల పట్లగానీ మహిళల పట్ల గాని ఎవరైనా దురుసుగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోనె శ్యామ్,ఎంపిటిసి బొలమల్ల కౌసల్య శంకర్,వార్డు సభ్యులు,పోలీస్ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బూట్లు అందజేత

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం ధూళికట్ట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు బుద్దినేని వెంకట్రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు సత్యనారా యణరావు 6,7, 8 తరగతిలకు బూట్లు, సాక్షులను అందజేశారు. ఈ కార్యక్ర మంలో సర్పంచి గొల్లె కావేరి భూమేష్‌లతో పాటు ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- అధికారులు ప్రతిరోజు పనులు పరిశీలించాలి
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో రూ.20 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రభవన నిర్మాణం కోసం అదనపు కలెక్టర్ దివాకర్‌తో కలిసి శంకుస్థాపన చేసి డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించారు. అనంతరం వల్గల్ గ్రామంలో రూ.20 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం కోసం జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతతో కలిసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. ఆయా గ్రామాల్లో వినాయక మండపాల్లో వినాయకుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో పార్కుల ఏర్పాటుతో ఆహ్లాదకరంగా వాతావరణం ఉన్నదని, ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ కార్యక్రమాలు చేపడుతున్నారని, పల్లె దవాఖానల ఏర్పాటుతో బీద బడుగు బలహీనవర్గాలకు నాణ్యమైన వైద్యంతో పాటు, ఆర్థికంగా కొంత ఊరట లభిస్తుందని అన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో 21 పల్లె, బస్తీ దవాఖానాలు మంజూరయ్యాయని, బీర్‌పూర్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు, అంబులెన్స్ ఏర్పాటు, సారంగాపూర్‌లో 24 గంటల పాటు పూర్తి స్థాయిలో దవాఖానా అందుబాటులో ఉందని అన్నారు. కేంద్రం 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తే 50కి పైగా కాలేజీలు ఉత్తరప్రదేశ్‌కే కేటాయింపు తెలంగాణ రాష్ట్రానికి మాత్రం శున్యమని అన్నారు. జగిత్యాల నడిబొడ్డున 27 ఎకరాలలో మెడికల్ కళాశాల, రాష్ట్రంలోనే మెడికల్ కాలేజికి అత్యుత్తమ స్థలం జగిత్యాలలో కేటాయింపు జరిగిందని అన్నారు. ప్రజలకు ఉచితంగా 134 రకాల రక్త పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, రాష్ట్రంలో తల్లిపిల్లల వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని, ఆరోగ్య లక్ష్మి, ఆరోగ్య మహిళ, అమ్మఒడి వాహనం, కెసిఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ వంపిణీ తదితర కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. మెడికల్



కాలేజీల ఏర్పాటుతో ప్రతి సంవత్సరం 10 వేల మంది వైద్యులు తెలంగాణలో అందుబాటులోకి రానున్నారన్నారు. రైతులు, దళితులు, బిసి, మహిళ, యువత అందరికీ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ భరోసా అన్నారు. జెడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ పల్లె ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తోనే పల్లె దవాఖానలు ఏర్పాటు, గతంలో ఉమ్మడి పాలనలో విద్య, వైద్యం అణచివేతకు గురైందని అన్నారు. నేడు ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్యం అందిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్ర ప్రసాద్, ఎఎంసి చైర్మన్ నక్కల రాధరవీంధర్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, సర్పంచ్‌లు బోనగిరి నారాయణ, ఎల్ల గంగనర్సు రాజన్న, రాజమణి, గంగాధర్, ఎంపిటిసి శ్రీనివాస్, ఉపసర్పంచ్‌లు పద్మతిరుపతి, శేఖర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పుదరి శ్రీనివాస్, నాయకులు సత్తన్న, రాజిరెడ్డి, ఎతు రాజ మల్లయ్య, సర్పంచులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ బిల్లు అమలుపై కేంద్రానిది కపట ప్రేమ

- ఆశలు కల్పించి ఆచరణ విస్మరించడం విచారకరం
- మహిళా బిల్లును తక్షణమే అమలు అయ్యేలా చూడాలి
- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

కేంద్రం ప్రవేశపెట్టిన మహిళా బిల్లు స్వాగతించే అంశం అయినప్పటికీ, దాని అమలుపై కేంద్రానిది కపట ప్రేమ అని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి విమర్శించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలోపే మహిళా బిల్లు అమలులోకి వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం, ప్రధానిమోడీ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బిల్లు 2026 తర్వాత అమలుకు నోచుకోనుందనే విష యం స్పష్టం గా అర్థం అవు తుందన్నారు. మహిళా బిల్లుపై ఆశలు కల్పించి, ఆచరణలో మొండి చెయ్యి చూపడం మోడీ ప్రభుత్వంకు ఎంత మాత్రం మంచిది కాదన్నారు. జన గణన పూర్తి అయితేనే, ఆ జనాభా ఆధారంగా లిమిటేషన్ పూర్తయి, మహిళా రిజర్వేషన్ ఖరారు అయ్యే అవకాశం ఉందనే అంశం మహిళా బిల్లు ప్రవేశపెట్టిన తీరు ద్వారా స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. పై అంశాలని బట్టి మరో పదేళ్ల వరకు మహిళా బిల్ అమలు ఆస్కారం లేదని, ఎన్నికల సమయంలో మహిళ బిల్లు తెరపైకి తేవడం బిజెపి, బిఆర్ఎస్ ఆడిన ఒక మైండ్ గేమ్ అని ఆరోపించారు. గతంలోనే యూపిఏ ప్రభుత్వం హాయంలో 33 శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో అమలు చేసినఘనత కాంగ్రెస్ పార్టీ, యూపిఏ ప్రభుత్వానికి దక్కిందన్నారు. నిజంగా కేం[illegible] దానికి మహిళ బిల్లు అమలుపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే అమలు చేసి, అందులోబిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళల స్పష్టమైన వాటా తెల్చాలని విజయ లక్ష్మి డిమాండ్ చేశారు.



# బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

-ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన 150 మంది ఆడబిడ్డలకు 1 కోటి 50 లక్షల 17 వేల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. దేశంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో అండగా నిలుస్తుందని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాలకు ఆడపిల్లల పెండ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు బిడి పెన్షన్, వితంతు పెన్షన్, కళ్యాణలక్ష్మి, కెసిఆర్ కిట్, ఆరోగ్య లక్ష్మి, ఆరోగ్య మహిళ, అంగన్వాడీలలో పౌష్టికాహారం, షీటీమ్స్, ఇలా అనేక కార్యక్రమాలు దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతు న్నాయన్నారు. కళ్యాణలక్ష్మి పథకంతో బాల్య వివాహాలు గణనీయంగా తగ్గాయని పెళ్లికి చట్టబద్ధత ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ పార్టీ ఉప అధ్యక్షులు ఒల్లెం మల్లేశం, దుమాల రాజ్‌కుమార్, డిటి రాజేంధర్‌రావు, కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం రూప్ నారాయణపేట గ్రామానికి చెందిన నీర్ల ఓదెలు (35) తండ్రి రాజయ్య పురుగుల మందు తాగి మృతి చెందాడు. వివరాల ప్రకారం.... ఓదెలు ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవం వలన భార్యతో కుటుంబ కలహాల వలన మంగళవారం తన ఇంట్లో పురుగుల మందు తాగగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం చనిపోయాడని, తల్లి నీర్ల మనమ్మ ఫిర్యాదు మేరకు ఎస్ఐ శ్రీధర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జగిత్యాల వార్త



## ధర్మపురిలో ఈనెల 22న ఉచిత వైద్య శిబిరం

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురి పట్టణంలో ఉచిత వైద్య శిబిరాన్ని తన భర్త జక్కు రవీంధర్‌తో కలిసి ఈనెల 22న నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ జక్కు పద్మ బుధవారం తెలిపారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులతో చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని, ఉచిత వైద్య శిబిరం నిర్వహించడంతో వారికి మేలు జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. కరీంనగర్‌లోని మెడికల్ ఆసుపత్రి వైద్యులు, జగిత్యాలకు చెందిన దంత వైద్య నిపుణులు శైలేంధర్‌రెడ్డిలు ఉదయం 8 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య సేవలు అందిస్తారని, ఇట్టి వైద్య శిబిరంలో వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వైద్య సేవలు అందించి మందులు సైతం ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ధర్మపురిలోని సంగివాడలో గల శ్రీ లక్ష్మి నరసింహ అపార్ట్మెంట్ ఆవరణలో ఇట్టి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

కొడిమ్యాల, ప్రభాతవార్త :



తెలంగాణ సిఎం కెసిఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపెల్లి వినోద్‌కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. బుధవారం కొడిమ్యాల మండలానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు కొడిమ్యాల సర్పంచ్ ఏలేటి మమత-నరసింహారెడ్డి, ఉపసర్పంచ్లు బండ లింగారెడ్డి, శ్రీనివాస్, ఎల్లయ్య, నాయకులు మల్లేశం, చందు, కొడిమ్యాల, పుడూర్, చెప్యాల, డబ్బు తిమయ్యపల్లి, కోనాపూరం, రామకృష్ణపూర్ గ్రామాల చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్, సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత, కొడిమ్యాల ఎంపిపి స్వర్ణలత, కొడిమ్యాల జెడ్పిటిసి ప్రశాంతి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేంధర్‌రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కృష్ణారావు, వైస్ ఎంపిపి ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్లు రాజ నర్సింగరావు, రవీంధర్‌రెడ్డి, రాజేంధర్, పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటగౌడ్, ఎంపిటిసిలు ఫోరం మండల అధ్యక్షులు మల్లారెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ అభివృద్ధికి కృషి

-ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

మ్యాంగో మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండల వల్గల్ గ్రామంలో ఎఎంసి చైర్మన్ నక్కల రాధ రవీంధర్‌రెడ్డి అధ్యక్షతన ప్రాథమిక వ్యవసాయ మార్కెట్‌లో జరిగిన పండ్ల వ్యాపారుల అసోసియేషన్‌తో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్రప్రసాద్, ఎఎంసి చైర్మన్ నక్కల రాధరవీంధర్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, డిఎంఓ ప్రకాష్, సెక్రెటరి రాజశేఖర్, ఫ్రూట్ అసోసియేషన్ అధ్యక్షులు మంజూర్ అలీ, ఎఎంసి డైరెక్టర్‌లు రాజేష్, రాచకొండ విజయ్, ఖైరాం సురేష్, కొలగాని లచ్చన్న, గర్వందుల గంగన్న, దయాల మల్లారెడ్డి, శారదా, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బందు లబ్ధిదారుల ఎంపిక సర్పంచ్‌లు చేపట్టాలి

**-పనులకు బిల్లులకు రాక అప్పుల ఊబిలోఉన్నాం**

**-కోనరావుపేట సర్వ సభ్య సమావేశంలో సర్పంచ్‌ల ఆవేదన**

కోనరావుపేట,ప్రభాతవార్త





బీసీ బందు లబ్ధిదారుల ఎంపిక సర్పంచ్‌లు చేపట్టాలనీ, గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక అప్పుల ఊబిలో ఉన్నామని కోనరావుపేట మండల సర్వ సభ్య సమావేశంలో సర్పంచ్‌లు ఆవేధన వ్యక్తం చేశారు. బుధవారం కోనరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చంద్రయ్యగట్ల చంద్రయ్యగౌడ్ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు సమావేశంలో చెప్పిన సమస్యలు కాగితాలకు,మాటలకే పరిమితమవు తున్నాయని, సమస్యల పరిష్కారానికి అధికారులు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్కపేట సర్పంచ్ ఆరె లత మాట్లాడుతూ బీసీ బందు లబ్ధిదారులను సర్పంచ్‌లు ఎంపిక చేసిన వారికే ఇవ్వాలనగా ఎంపీపీ మాట్లాడుతూ మేము చేసినా వారి ఇవ్వలేద నడంతో మీరేందుకు చెక్కులను పంపిణీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ బందు కోసం చాలా మంది సకాలంలో మీ సేవలో క్యాస్ట్, ఇన్‌కమ్ సర్టిఫికెట్టు రాకా ఆప్లికేషన్ చేసుకోలేకపోయారని, మళ్లీ ఆప్టి కేసణన చేసుకునేందుకు వెసులుబాటు కల్పించాలని కోరారు. గొల్లపల్లి సర్పంచ్ గోపు పర్శరాములు మాట్లాడుతూ పాఠశాలలో రీకన్‌స్ట్రక్షన్ లో భాగంగా మన ఊరు,మన బడి పనులకు ఏఈ బిల్లులు రికార్డులో అలసత్వం చేయడంతో బిల్లులు రాలేదని, అభివృద్ధి పనులు చేసిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. దీంతో తీవ్ర అవస్థలు పడుతున్మాని అన్నారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోని పెండింగ్ బిల్లులను వెంటనే వచ్చేలా చూస్తామని ఎంపీడీవో సమాధానం ఇచ్చారు. మండల వ్యాప్తంగా సెస్ కరెంట్ బిల్లులు బకాయిలు రూ.3 కోట్ల 87 లక్షలు బకాయి ఉన్నాయని సెస్ ఏఈ దివ్య కోరారరు.

పలుగ్రామాల్లో లూజ్ వైర్లు, పోల్స్, ట్రాన్స్ ఫార్మర్ సమస్యలు ఉన్నాయని సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకరావడంతో త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని సెస్ వైస్ చైర్మన్ తిరుపతి హామీ ఇచ్చారు. మల్కపేటలో ఓల్డ్ స్కూల్ వద్ద ప్రమాదకరంగా ట్రాన్స్ ఫార్మర్ ఉందనీ సభలో ఎన్నో సార్లు చెప్పిన, వ్రాత పూర్వకంగా ఇచ్చినా పట్టించుకోలేదని మల్కపేట సర్పంచ్ ఆరే లత ఆగ్రహం వ్యక్తం చేశారు. కంటి వెలుగు ప్రోగ్రాంలో పెట్టిన ఖర్చులకు ఇంతవరకు ఇవ్వలేదని కొన్ని జీపీలకు మాత్రం బిల్లులు మంజూరు చేశారని రామన్నపేట సర్పంచ్ సంతోష్ ఆరోపించారు. త్వరలోనే బిల్లులు వచ్చేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవస్తామని ఎంపీడీవో వివరణ ఇచ్చారు. అనంతరం ఎంపీపీ చంద్రయ్య మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి, మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుచ కోవాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ విజయ్ ప్రకాష్‌రావు, వైస్ ఎంపీపీ సుమలత, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన తండాలకు ప్రతిమ సేవలు..

**-అజ్మీరా తండాలో వాటర్ ప్లాంట్ ప్రారంభం**

**-డాక్టర్ చెన్నమనేని వికాస్‌రావు**

కోనరావుపేట,ప్రభాతవార్త

గిరిజన తండాలకు సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతిమ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని బీజేపీ నాయకుడు డాక్టర్ చెన్నమనేని వికాస్‌రావు అన్నారు. బుధవారం కోనరావుపేట మండలం అజ్మీర తండా గ్రామంలో ఉచితంగా అందజేసిన వాటర్ ప్లాంట్‌ను డాక్టర్ వికాస్‌రావు-డాక్టర్ దీప దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ స్పూర్తితో ముందుకు వెళ్లుతున్నామన్నారు. మహిళా సాధికారతకు కేంద్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందనీ, అందులో భాగంగానే పార్లమెంట్‌లో మహిళ బిల్లు ప్రవేశపెట్టడం ఇందుకు నిదర్శనమన్నారు. ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలు ఆర్థికాభివృద్ధికి సాధించేందుకు ఉచితంగా కుట్టు మిషన్‌లు పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగం, యువతకి చాల ముఖ్యమని, వాటి కల్పనకు నా వంతు కృషి చేస్తామన్నారు. ప్రభు త్వాలు అందరికి ఉద్యోగాలు ఇవ్వలేదని, నిరుద్యోగ యువత నైపుణ్య కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



ఈ కార్యక్రమంలో సర్పంచ్ దివ్య, ఉపసర్పంచ్ మోహన్, బీజేపీ నాయకులు, ప్రతిమ మేనేజర్ కౌషిక్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో కనీస రోడ్లు వేయని దుస్థితి

**- బిఎస్‌పి ఇంచార్జీ దాసరి ఉష**

ఓదెల, ప్రభాత వార్త:



బిఆర్ఎస్ పాలనలో కనీస రోడ్లు వేయని

దుస్థితి నెలకొందని బిఎస్‌పి ఇంచార్జీ దాసరి ఉష ఎద్దేవా చేశారు. ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామంలో 41వ రోజు మన ఊరు – మన ఉష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఎస్‌పి పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జీ దాసరి ఉష హాజరై ఇంటింటికి ప్రచారం నిర్వహించి ఇందుర్తి గ్రామంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... 10 ఏండ్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి పాలనలో కనీసం రోడ్లు కూడా వేయని దుస్థితి ఉందని, పోత్కపల్లి నుండి గుంపుల వరకు రోడ్ల పరిస్థితి మరి అద్వానంగా ఉందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేస్తే మరల మనం కూలీలుగా మిగిలిపోవాల్సి ఒదేనన్నారు. బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సిఎం అయితే కేవలం సంతకాలతోనే విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, ఇల్లు, భూమి, రేషన్, పెన్షన్ లభిస్తాయని అన్నారు. అలాగే పెద్దపల్లి నియోజకవర్గంలో బిఎస్‌పి పార్టీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి పెద్దపల్లి నియోజకవర్గ కోశాధికారి ఎండి. రియాజ్, ఓదెల మండల మహిళా కో కన్వీనర్ మేకల శో భ, ఓదెల మండల బిఎస్‌పి నాయకులు కళ్యాణం మహేష్, మాచర్ల నవీన్, బిర్ల రవి, అభిరామ్, కసార్ల శ్రీనివాస్, పెండం చంద్రయ్య, దాసరి మల్లయ్య, పిట్టల మల్లేశం, పిట్టల తిరుమల, స్థానికులు ఆరెల్లి సుజాత, ఆరెల్లి అభినయ, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



# రేషన్ బియ్యం వినియోగదారులకు కేవైసి కష్టాలు

వీణవంక, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన కేవైసి ఉత్తర్వుల వలన రేషన్ వినియోగదారులకు ఇబ్బందులకు గురి చేస్తోం దని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి బుధవారం అన్నారు. వృద్దులు రేషన్ బియ్యం తీసుకు నేటప్పుడు ఇప్పటికే వేలిముద్రలు పడక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మరికొంత అనారోగ్యంతో ఇంటికే పరిమితమై రేషన్ దుకాణానికి వెళ్ళలేక పోతున్నారని అన్నారు. వీరే అనేక లక్షలాది మంది జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్ళిన వారు రావాలంటే ఆర్థిక భారం తో పాటు వ్యయప్రసాలకు గురి కావాల్సి వస్తుందని, కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోయినా పర్వలేదు కానీ ఎలాంటి షరతులు లేని రేషన్ బియ్యాన్ని అందించాలని మండల పార్టీ పక్షాన కోరారు.

# క్షయవ్యాధి పట్ల నిర్లక్ష్యం చేయవద్దు

**-వెల్ది డాక్టర్ బియాబాని**

మానకొండూర్, ప్రభాతవార్త :



క్ష్యయవ్యాధి పట్ల నిర్లక్ష్యం చేయవద్ధని వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బియాబాని తెలిపారు. మండలంలోని వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం ఊటూరు, దేవంపల్లి, పచ్చునూర్, వెల్ది, వేగురుపల్లి, లింగాపూర్ గ్రామాలలో క్షయ(టీబీ)వ్యాధి పై పలు గ్రామాలలో డాక్టర్ బియాబాని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బియాబాని మాట్లాడుతూ ఒకవ్యక్తికి రెండి వారాలపాటు ఎడతెరిపిలేని దగ్గు, సాయంత్రం జ్వరం రావటం, ఆకలి తగ్గటం, బరువు తగ్గటం, తగ్గిప్పుడు తెమడలో రక్తం పడడడం లక్షణాలు ఉంటే తక్షణమే వైద్య పరీక్షలు నిర్వహించుకొని డాక్టర్ సలహా మేరకు మందులు వాడాలని సూచించారు. క్షయవ్యాధిని మొదట గుర్తిస్తే మందుల ద్వారా రోగం నయమవుతుందన్నారు. క్షయవ్యాధి అంటువ్యాధి అని తెలిపారు. క్షయవ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ జీవన్‌రెడ్డి, పిహెచ్ఎన్ మణెమ్మ, జుబేర్, ఇజాజ్, అన్నపూర్ణ, ఏఎన్ఎం స్వప్న, సుమతి, ఆశావర్కర్లు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి



లోకేశ్వరం, ప్రభాతవార్త :

గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై సాయికుమార్ సూచించారు. లోకేశ్వరం మండలంలోని బామ్ని(కె) గ్రామంలో గణేష్ నిర్వాహకులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. శుక్రవారం గణేష్ నిమజ్జనం ఉన్నందున గ్రామ విడిసి, గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. శోభాయాత్ర నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవడంతో పాటు మండపాలలో విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నిబంధనలు విరుద్ధంగా ప్రవర్తించిన అవాంచనీయ సంఘటనలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవన్నారు. చెరువులు భారీ వర్షాలు పడడం వలన చెరువులు నిండుకుని ఉన్నాయని నిమజ్జనం సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లోకేశ్వరం ఎస్సై సాయికుమార్, సిబ్బంది గ్రామ ప్రజలు, గణేష్ మండపాల నిర్వాహకులు, యువకులు పాల్గొన్నారు.

# బీజేపీలోకి భారీగా చేరికలు

సారంగాపూర్, ప్రభాతవార్త :



సారంగాపూర్ మండలం బీరవెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బ్యాగరి ఎల్లన్న,ముఖ్య నాయకులు నిమ్మల రాజన్న, కురిమే పండరితో పాటు 300 మందికి పైగా ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున బీజేపీలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీలో చేరారు. ఈ సందర్బంగా మహేశ్వర్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మహేశ్వ ర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే తమ బతుకులు బాగుపడుతాయని, నీళ్లు, నిధులు, నియామకాలు మనకే దక్కుతాయని భావించాం కానీ, అన్ని అభివృద్ధి ఫలాలు కేవలం కేసీఆర్ కుటుంబానికి స్థానిక మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కుటుంబానికే, ఆయన బంధువులకు దక్కాయని ఎద్దేవ చేశారు. రానున్న ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వచ్చే బీఆర్ఎస్ నాయకులను తరిమి కొట్టాలని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చి ఓట్లు అడగడానికి రావాలని ప్రజలు ఎక్కడికక్కడ వారిని నిలదీయాలని అన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కేసీఆర్ తుంగలో తొక్కారని మండిపడ్డారు. నిరుద్యో గులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి 3016 రూపాయలు నేటి వరకు కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓట్లు అడిగే బాధ్యత కూడా లేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఓట్లు అడగడానికి వస్తే వారిని నిలదీయాలని, ఇచ్చినహామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కరిపె విలాస్, సాహెబ్‌రావు, ఎంపిటిసి నారాయణ, మాజీ సర్పంచ్ బలాష్టు రాజేశ్వర్, ఉప సర్పంచ్ నవీన్, నారాయణరెడ్డి, మచ్చేందర్ రెడ్డి, ప్రసాద్, వెల్మల నవీన్, ప్రశాంత్, నిమ్మల శ్రీనివాస్, విక్రమ్ రెడ్డి, బ్యాగరి చిన్న సాయన్నతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి పెద్దపీఠ వేస్తున్న భారాస ప్రభుత్వం

**-సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

**-మండలంలో 133 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణి**

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేరు కోనపన్ప కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి పెద్దపీఠ వేస్తున్న ఏకైన రాష్ట్రం తెలంగాణ భారస ప్రభుత్వమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల అభివృద్ధి కోసం పాటు పడుతుందున్నారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం ఆడపిల్ల పుట్టగానే 13 వేలు ఇస్తుందని, అదే విధంగా అమ్మఒడి పథకం ద్వారా తల్లి బిడ్డలను క్షేమంగా ఇంటికి చేరుస్తుందన్నారు. ఆడపిల్లకు పెళ్లి వయసు రాగానే కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకం ద్వారా రూ. 1లక్ష116 ఇస్తుందన్నారు. సిర్పూర్ నియోజక వర్గంలోని లబ్దిదారులకు మంజూరైన రూ. 1,33,15,428 రూపాయల విలువ గల 133 కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, రెవెన్యూ శాఖ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణ చదువే ఉద్యోగానికి పునాది

**-డీఎస్సి-ఎస్‌జిటి ఉచిత కోచింగ్ ప్రారంభంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సమీపంలోని నూతన భవనంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో కోనేరు చారిటబుల్ ట్రస్టు తరపున డీఎస్సి, ఎస్‌జిటి ఉచిత కోచింగ్ సెంటర్‌ను ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఫ్యాకల్టీ నిపుణులతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ నియామకాల్లో ఉద్యోగం సాధించి మీ తల్లిదండ్రులకు, నియోజకవర్గానికి పేరు తేవాలని కోరారు. అనంతరం నిపుణులు మాట్లాడుతూ మన పట్టుదల, క్రమశిక్షణ చదువే మనల్నీ సక్సెస్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్‌కుమార్, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, ఫ్యాకల్టీ నాగరాజు, రమేష్, వరంగల్ రిటైర్డ్ డైట్ ప్రిన్సిపల్ కేశవరావు, డైట్ అధ్యాపకులు ఆరావళి, ప్రకాశం, స్థానిక అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజిలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

నూతనంగా నిర్మించి ప్రారంభించబడిన మెడికల్ కళాశాలలో అంకుసాపూర్ గ్రామానికి చెందిన స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని గ్రామస్థులు కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యేక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు అంకుసాపూర్ గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి జాతీయ ఉపాధ్యాక్షులు రేగుంట కేశవరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో నిర్మించిన మెడికల్ కాలేజిలో చీపర్ పోస్టులు గాని అటెండర్ పోస్టులాంటివి స్థానికులకు అవకాశం కల్పించాలని వీరికి ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని కూలీ పనిచ ఏఉకుని జీవనం సాగిస్తున్నారని అన్నారు. గ్రామంలో నిరుపేదలైన ఎస్సీ,ఎస్టీ,బీసి, మైనార్టీలు ఉన్నారని విద్యార్థి విద్యార్థులు డిగ్రీ, పీజీలు చేసి ఉన్నారన్నారు. ఈ నేపథ్యంలో మెడికల్ కాలేజిలో ఎలాంటి ఉద్యోగ అవకావాల ఉన్న స్థానికులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, అదే విధంగా చదువుకొని ఎలాంటి ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులుగా ఖాళీగా తిరుగుతున్నారని ఆందోళన వ్యకతనం చేశారు. అదే శిదంగా దళితబంధు, గృహలక్ష్మి లాంటి పథకాలు ప్రతీ దళిత కుటుంబానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు దుర్గం సుందరి, తోటపల్లి పద్మ, జంగాపల్లి రేణుక, రేగుంట యశోద, వడ్లూరి కళావతి, దుర్గం తారాబాయి, జంగాపల్లి తార, దుర్గం గౌతమి, పోర్ల సుమలత, తదితరులు ఉన్నారు.

## రాజన్న సిరిసిల్ల వార్త

# మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంఈవో కవిత

జూలపల్లి,ప్రభాతవార్త :



మండల స్థాయి క్రీడాలు ప్రారంభం. ఈ మేరకు బుధవారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ బాలుర పాఠశాలలో ఎంఈవో కవిత మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని అన్నారు. ఈ క్రీడల్లో జూలపల్లి బాలికల పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు వడ్కాపూర్, పెద్దాపూర్,తేలుకుంట,కుమ్మరికుంట పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు క్రీడలను నిర్వహించినట్లు ఎంఈవో కవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్,ఉపసర్పంచ్ కొప్పుల మహేష్,డిస్టిక్ యూత్ కన్వీనర్ ఏ.సురేష్,మండల కన్వీనర్ శ్రీవాణి,పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

# కుల సంఘాల భవనాలకు భూమిపూజ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని వివిధ కుల సంఘాల భవనాలకు నాస్కాఫ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు బుధవారం భూమి పూజ నిర్వహించారు. రూ. 5లక్షలతో కుమ్మరి సంఘ భవన నిర్మాణం, రూ. 5లక్షలతో స్వర్ణకారుల సంఘ భవన నిర్మాణం, రూ. 5లక్షలతో దోసలగూడెంలోని అంబేద్కర్ సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అదేవిధంగా జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుని నిధుల ద్వారా రూ. 7లక్షలతో మురికి కాల్వల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులుతో పాటు బీఆర్ఎస్ నాయకులు. వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కమీషన్‌లకు సై.. డెవలప్‌మెంట్ నై

**- సీఎం కేసీఆర్ బాటలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు- మోహన్‌రావు పటేల్**

కుభీర్, ప్రభాతవార్త :

పల్లె పల్లెకు బీజేపీ, గడప గడపకు మోహన్‌రావు పటేల్ కార్యక్రమం సందర్భంగా బుధవారం రోజు కుభీర్ మండలంలోని బాకోట్, సౌన, పాంగ్ర, గొడ్సెరా, సాంగ్వీ గ్రామాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ముధోల్ నియోజకవర్గ నాయకులు బోస్లే మోహన్‌రావు పటేల్ పర్యటించి బీజేపీ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కమీషన్లకే పరిమితమైన బీఆర్ఎస్ శాసన సభ్యులు, మంత్రులకు రాబోయే రోజులలో ప్రజలే బుద్దిచెప్తారని మండిపడ్డారు. అవినీతి ప్రభుత్వం కావాలో అవినీతి నిర్మూలన పార్టీ కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వారివెంట జిల్లా స్థాయి నాయకులు, మండలస్థాయి నాయకులు, గ్రామ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, ఎంపిపి, బీజేపీ పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

- కార్యకర్తలే పార్టీకి కొండంత అండ - సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్





**పెగడపల్లి - ప్రభాతవార్త :** ఆరుసార్లు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపినందుకు ధర్మపురి నియోజకవర్గాన్ని మంత్రిగా అన్నివిధాలా అభివృద్ధి చేశానని, మరోసారి ఆశీర్వదిస్తే అంతకుమించిన అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని, రాబోయే శాసన సభ ఎన్నికలలో బిఆర్ఎస్‌ను మంచి మెజార్టీ అందించి తనను ఆశీర్వదించాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండలంలోని ల్యాగలమర్రి, దేవికొండ, నంచర్ల గ్రామాలలో బుధవారం ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. మహిళలు ఆయనకు నుదిట తిలకం దిద్ది, బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటా తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తన పదవి కాలంలో 14 ఎళ్ల నుంచి చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ఆయన ప్రజలకు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, మురికి కాలువలు, సంఘ భవనాలు, వైకుంఠధామాలు నిర్మించామని, పల్లె పకృతి వనాలు అందుబాటులోకి తెచ్చామన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రంలో కూడ అమలు కావటం లేదని తెలిపారు. ఎన్నికలు వస్తున్నాయంటే కొందరు నాయకులు ప్రజాక్షేత్రంలోకి వచ్చి హడావుడి చేస్తారని ప్రజలు వారిని నమ్మి మోసపోవద్దన్నారు. అంతకముందు మద్దులపల్లిలో రూ. 4కోట్ల 61 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులు, పెగడపల్లిలో కళ్యాణ లక్ష్మీ, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. పెగడపల్లిలో రూ. 2 కోట్లతో నిర్మించనున్న ఎస్సీ బాలుర వసతి గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దేవికొండలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి సర్పంచ్ గొర్రె భాగ్యలక్ష్మీ ప్రశాంత్‌ను సర్పంచ్ కుర్చీలో కుర్చొండబెట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్ రావు, ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, పెగడపల్లి, నందగిరి, నంచర్ల వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు వోరుగంటి రమణరావు, కర్ర భాస్కర్ రెడ్డి, మంత్రి వేణుగోపాల్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మేరుగు శ్రీనివాస్, ఉమ్మెంతుల వనజ భాస్కర్ రెడ్డి, గొర్రె భాగ్యలక్ష్మీ ప్రశాంత్, కోరుకంటి రాజేశ్వర్ రావు, ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, ఉప్పులంచ లక్ష్మణ్, నెరువట్ల బాబుస్వామి, ఎంపిటీసీ సభ్యులు మందపెల్లి అంజయ్య, నాయకులు ఇరుగురాల ఆనందం, తోట మోహన్ రెడ్డి,నామ సురేందర్ రావు, బాలసాని శ్రీనివాస్ గౌడ్, సాయిని రవి, ఇనుగండ్ల మోహన్ రెడ్డి, అందె వెంకటేశం, మాదారపు కర్ణాకర్ రావు, గంధ్ర పవీణ్ రావు, గుర్రాల లింగారెడ్డి, రహీం,షేక్ షకీల్, సోల్లేటి సంతోష్, ఇరుగురాల అజేయ్, పలుమారు విజయ్‌యాదవ్, తోడేటి లోకేష్, సంజీవ రెడ్డి, నాగుల రాజశేఖర్ గౌడ్, జేరిపోతుల శ్రీనివాస్, ఆత్మకూరి రవి పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారి హత్య కేసులో నిందితుల అరెస్ట్

- వివరాలను వెల్లడించిన రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ
- 24గంటల్లో నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎన్టీపీసీ పోలీసులు
- అధికారులను, సిబ్బందిని అభినందించిన సిపి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో/గోదావరిఖని, ప్రభాతవార్త:** ఈ నెల 18న ఎన్టీపీసీ టౌన్ షిప్ సమీపంలో జరిగిన రియల్ ఎస్టేట్ వ్యాపారి మేకల లింగయ్య (48) హత్య కేసులో నిందితులను ఎన్టీపీసీ పోలీసులు అరెస్ట్ చేశారు. హత్య జరిగిన 24గంటల్లోనే ఎన్టీపీసీ పోలీసులు వారిని చాకచక్యంగా పట్టుకున్నారు. బుధవారం కమీషనరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి రెమా రాజేశ్వరీ అరెస్ట్ వివరాలను వెల్లడించారు. ఈ హత్య కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కాజీపల్లికి చెందిన మేకల కుమారస్వామి, మాతంగి కాలనీకి చెందిన ధర్మారపు అనిల్, కమాన్‌పూర్‌కు చెందిన కట్ల శంకర్, కరీంనగర్‌కు చెందిన కూనమల్ల స్వామిదాస్ విద్యాసాగర్‌ను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 18న రాత్రి సమయంలో సుమారు 9గంటల ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి మేకల లింగయ్యను కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ఆకస్మికంగా కత్తులతో దాడి చేసి హత్య చేశారని తెలిపారు. సమాచారం అందుకున్న గోదావరిఖని ఎసిపి తుల శ్రీనివాస రావు, రామగుండం సిఐ చంద్రశేఖర్ గౌడ్, ఎన్టీపీసీ ఎస్ఐ జీవన్‌లు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని, విచారణ చేపట్టారని, క్లూస్ టీం, పోలీసు జాగిలాలతో ఆనవాళ్ల కోసం ప్రయత్నం చేశారని తెలిపారు. మరుసటి రోజు ఉదయం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ వేగవంతం చేశారని, దీంతో నిందితుల వివరాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. అదే గ్రామానికి చెందిన మేకల కుమారస్వామి, అతని అనుచరులు ముగ్గురు పథకం ప్రకారం ఈ హత్య చేశారని తెలిసిందని తెలిపారు. మృతుడు మేకల లింగయ్యను ఎన్టీపీసీ టౌన్ సిప్ సమీపంలోని కాజిపల్లి గ్రామానికి చెందిన వాడని, ఇతను గత కొన్ని సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో స్థిర పడ్డారని తెలిపారు. ప్రధాన నిందితుడు మేకల కుమారస్వామి 2008 వరకు గోదావరిఖని గంగానగర్‌లో నివసించి, తన స్వగ్రామమైన కాజిపల్లిలో ఇళ్లు నిర్మించుకొని, అక్కడే నివస్తున్నాడని తెలిపారు. మేకల కుమారస్వామి కూడా చిన్న చిన్నగా రియల్ ఎస్టేట్ వ్యాపారం, పాల వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నాడని, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అప్పటికే స్థిరపడిపోయిన మేకల లింగయ్య తనకు వ్యాపారంలో ఎదగకుండా తను ఒక్కడే దిన దినం వ్యాపారంటల ఎదుగుతున్నాడని ద్వేషం పెంచుకొని, అతన్ని ఏ విధంగానైనా అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకొని పథకం పన్నాడని తెలిపారు. మేకల కుమారస్వామి, అతని వద్ద డ్రైవర్‌గా పని చేస్తున్న ధర్మారపు అనిల్, అతని మేనమామ కొడుకు లారీ డ్రైవర్‌గా పని చేస్తున్న కట్ల శంకర్, మిత్రుడు కరీంనగర్‌లో ఓ ఫైర్ ఫ్రైస్ దుకాణంలో పని చేస్తున్న కూనమల్ల స్వామిదాస్ విద్యా సాగర్‌ల సహాయంతో ఈ నెల 18న రాత్రి తన పెంపుడు కుక్కతో వాకింగ్‌కు వెళ్లిన మేకల లింగయ్యను ఎన్టీపీసీ టౌన్ షిప్ సమీపంలో ఉన్న రింగ్ రోడ్డు పక్కన పక్కా పథకం ప్రకారం దాడి చేసి, హత్య చేశారని తెలిపారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడం చాకచక్యంగా వ్యవహరించిన పోలీసు అధికారులను, సిబ్బంది సిపి రెమా రాజేశ్వరి అభినందించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, గోదావరిఖని ఎసిపి తులా శ్రీనివాస రావు, రామగుండం సిఐ చంద్రశేఖర్ గౌడ్, ఎన్టీపీసీ ఎస్ఐ జీవన్, అంతర్గాం ఎస్ఐ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ పాలనలో పేదోళ్ల జీవితాల్లో వెలుగులు

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ పాలనలో పేదోళ్ల జీవితాల్లో వెలుగులు నిండాయని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఎమ్మెల్యే చందర్ చేపట్టిన బస్తీ నిద్రలో భాగంగా మంగళవారం రాత్రి స్థానిక 29వ డివిజన్‌లోని వినాయక మండపాలలో కొలువైన గణనాథులకు పూజలు చేశారు. బుధవారం డివిజన్ పరిధిలోని శ్రీ సంజీవ ఆంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజా అంకిత యాత్ర చేపట్టారు. పలు వీధుల గుండా తిరుగుతూ ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిఎం కెసిఆర్ పాలనలో రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని, అంతేగాకుండా అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. సిఎం కెసిఆర్ పాలనే తెలంగాణ ప్రజలకు శ్రీ రామ రక్షని, రానున్న ఎన్నికల్లో సిఎం కెసిఆర్‌ను మరోసారి గెలిపించి, హ్యాట్రిక్ సిఎంగా నిలపాలని కోరారు. రామగుండం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న తనకు మరోమారు అవకాశం కల్పించాలని అన్నారు. కాంగ్రెస్, బిజెపిల మాటలు నమ్మితే మోసపోతారని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు పెంట రాజేష్, ఇంజపురి పులేందర్, కొమ్ము వేణుగోపాల్, జనగామ కవిత సరోజిని, కో ఆప్షన్ మెంబర్ వంగ శ్రీనివాస్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

### నేటి నుండి ఈ నెల 27వరకు

# మావోయిస్టు పార్టీ 19వ వార్షికోత్సవాలు

- జల్లెడ పడుతున్న స్పెషల్ పార్టీ పోలీసు బలగాలు



**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** భారత దేశంలోని అనేక రాష్ట్రాలలో రాజకీయ పార్టీలతో పాటు విప్లవ పార్టీలు, కొన్ని రాష్ట్రాలలో సమాంతర ప్రభుత్వాలు నడుపుతున్నాయి. 2021 ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక విప్లవ పార్టీలు ఉన్నప్పటికి, ఆధిపత్యం గల పీపుల్స్ వార్ పార్టీ ఆనాడు ప్రజల్లో బలంగా ఉండేవి. జార్ఖండ్, చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, బీహార్ రాష్ట్రాలలో విప్లవ గ్రూపులు పాలక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షంగా ఉద్యమాలు చేస్తుండేవి. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పీపుల్స్ వార్ పార్టీ బలంగా ఉండేవి. ఈ నేపథ్యంలో 2004 సంవత్సరంలో అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పీపుల్స్‌వార్ పార్టీ అగ్రనాయకులను శాంతి చర్చలకు ఆహ్వానించిన నేపథ్యంలోనే అప్పటికే దేశంలోని అనేక విప్లవ పార్టీలు జార్ఖండ్ రాష్ట్రంలోని పరండా అడవుల్లో 15రోజుల పాటు జరిగిన కేంద్ర కమిటీ సమావేశాల్లో అన్ని విప్లవ గ్రూపుల పార్టీలను ఒకటిగా చేస్తూ, సిపిఐ (భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు) పార్టీగా సెప్టెంబర్ 21, 2004న మావోయిస్టు పార్టీగా పురుడు పోసుకుంది. ఈ విషయాన్ని చర్చలకు వస్తున్న తరుణంలో అప్పటి మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి అక్కిరాజు హరిగోపాల్ అలియాస్ రామకృష్ణ (ఆర్కె) మావోయిస్టు పార్టీగా అవతరించినట్లు పేర్కొన్నారు. ఆనాటి నుండి దేశంలోని అన్ని ప్రాంతాలలో సెప్టెంబర్ 21 నుండి ఈనెల 27వరకు మావోయిస్టు పార్టీ వార్షోత్సవాలను దండకారణ్యంలో ఘనంగా నిర్వహిస్తు ఉంటుంది. ఈ వార్షోత్సవాలపై కేంద్ర హోంశాఖ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, చత్తీస్‌ఘడ్, ఒడిస్సా రాష్ట్రాల పోలీసులు ప్రభుత్వాల ఆదేశాలతో ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. ఆయా రాష్ట్రాల సరిహద్దుల్లో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. భద్రాచలం చెర్ల, చత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో బుధవారం సాయంత్రం పోలీస్ గ్రేహౌండ్స్ బలగాలు అనువనువున జల్లెడ పడుతున్నాయి. మావోయిస్టుల వార్షోత్సవాల సందర్భంగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు డేగ కన్నుతో సరిహద్దుల్లో నిఘా వేసి ఉంచారు.

# భార్య స్థానంలో భర్త చెలామణి

- సర్పంచ్ భర్తపై చట్టపరమైన చర్యలు తీసుకోండి - జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మూల సుమలత స్థానంలో ఆమె భర్త మూల శ్రీనివాస్‌గౌడ్ చెలామణి అవుతున్నారని ఆయనపై చట్టపరంగా చర్యలు తీసుకొని శిక్షించాలని బుధవారం జిల్లా కలెక్టర్‌కు ప్రముఖ ఉద్యమకారుడు చుక్క గంగారెడ్డి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16 శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన బుగ్గారం మండల సర్వసభ్య సమావేశంలో ప్రత్యక్షంగా మూల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని ముందు వరుసలోనే కూర్చున్నారని తెలిపారు.ఫోటో,దినపత్రికలో ప్రచురింపబడిన వార్తా కథనంతో సహా ఆయన జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానని అన్నారు.అలాగే ఈనెల 15 శుక్రవారం ఉదయం బుగ్గారం గ్రామ పంచాయతీలో నిర్వహించిన బ్యాంక్ ఖాతాదారుల,సైబర్ క్రైమ్ నేరాల అవగాహన సదస్సులో కూడా సర్పంచ్ స్థానంలో ఆమెకు బదులు అతడు మైక్ పట్టి మాట్లాడారని ఆరోపించారు.ఇందుకు సంబంధించిన ఫోటోలు,వీడియోలు కూడా ఉన్నాయని తెలిపారు.ఇలా అనేక కార్యక్రమాలలో మూల శ్రీనివాస్‌గౌడ్,సర్పంచ్ స్థానంలో పాల్గొనడమే కాకుండా చట్టవ్యతిరేకమైన పంచాయతీలు,ఫైరవీలు నిర్వహిస్తున్నాడని అన్నారు.అనేకమంది గ్రామ ప్రజల వద్ద దడువత్ రూపకంలో డబ్బులు కూడా పెట్టుకొని పంచాయతీలు,సెటిల్ మెంట్లు చేస్తున్నాడని ఆరోపించారు.బుగ్గారం గ్రామ పంచాయతీలో కూడా మూల శ్రీనివాస్‌గౌడ్ అనే వ్యక్తి పాత్రధారి,సూత్ర దారిగా వ్యవహరించి భారీ నిధుల దుర్వినియోగానకు పాల్పడ్డారని ఆయన అన్నారు.వెంటనే ఇతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షిస్తూ ఇలాంటి సంఘటనలు ఎక్కడా కూడా పునరావృతం కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్‌కు చుక్క గంగారెడ్డి కోరారు.



# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా శ్రీ మహాగణపతికి మహానైవేద్యం



**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు మహాగణపతి పూజను ఆచరించాలని, సకల సమస్యల నుండి విముక్తి పొందాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.వనజ నరేందర్‌రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఏర్పాటు చేసినటువంటి గణపతి మండపంలో శ్రీ మహాగణపతికి వేదమంత్రోత్సరణల మధ్య అత్యంత వైభవోపేతంగా మహానైవేద్యం సమర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నవరాత్రోత్సవాలలో భాగంగా విద్యాసంస్థల్లో స్వామివారికి అత్యంత విశిష్టమైన 108 ప్రసాదాలతో మహానైవేద్యాన్ని సమర్పించడం జరిగిందని తెలుపుతూ స్వామివారి యొక్క ఆశీస్సులు మనందరి మీద ఉండాలని ఆకాంక్షించారు. సమర్పణలో భాగంగా స్వామివారి వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ఫలపంచామృతాలతో దేదివమాన్యంగా అభిషేకం చేశారు. అభిషేక కాలంలో చేసిన బజనలు భక్తి పారవశ్యాన్ని పెంపొందించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసిల్దార్ ఖాళీ భర్తీ చేయండి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ అసెంబ్లీ యువజన అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో కరీంనగర్ అర్బన్ తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ పదవి ఖాళీగా ఉండడం వలన ప్రజలు వారి సౌకర్యార్థం సర్టిఫికెట్ల కోసం చాలామంది వస్తుంటారని, అయిన పనులు పెండింగ్‌లో ఉండడం వలన కావడం లేదు అని, కావున డిప్యూటీ తహసిల్దార్ పోస్ట్ భర్తీ చేసి ప్రజలకు సౌకర్యాలు అందేలా చేయాలని అడిషనల్ కలెక్టర్ కరీంనగర్ లక్ష్మీ కిరణ్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ మహమ్మద్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లులో బీసీల వాటా స్పష్టం చేయాలి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** చట్ట సభల్లో మహిళలకు ప్రత్యేక ప్రాతినిధ్యం కోసం పెట్టే బిల్లులో బీసీల వాటా స్పష్టంగా పొందుపరచాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం కరీంనగర్‌లో బీసీ సంగ భవనంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు రాచమల్ల రాజు అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎన్నం ప్రకాష్ మాట్లాడుతూ.. బీసీల వాటాతో కూడిన మహిళా బిల్లు వస్తే తప్ప సామాజిక న్యాయం జరిగే ఆస్కారం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, మహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వరాల జ్యోతి, జిల్లా అధ్యక్షురాలు గంగిపెల్లి అరుణ, విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీస్ శాఖ అవగాహన

**- ఎస్సై సామల రాజేష్**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేసిన నిర్వాహకులకు బుధవారం రోజున స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సామల రాజేష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులను ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ మండపాలు, వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసిన నిర్వాహకులు తప్పని సరిగా ఆన్‌లైన్‌లో అనుమతులు తీసుకోవాలని, విద్యుత్ శాఖ అనుమతి, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించే ప్రదేశాల్లో విగ్రహాలను ప్రతిష్టించకూడదని, మైక్‌లలో భక్తి సంబంధిత పాటలు మాత్రమే వేయాలని, ఇతర మతాలను కించపరిచే పాటలు వేయరాదని, మండపాల్లో కులాల, రాజకీయ గ్రూపులకు సంబంధించిన పంచాయితీలు పెట్టకుండా చూసుకోవాలని, నిమజ్జన ఊరేగింపులో అల్లర్లు, గొడవలు జరగకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలని, మిడ్‌నైట్ వరకు ఊరేగింపు పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే చట్టపర చర్యలు తప్పవని ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మండలంలోని పదిహేడు గ్రామాల యువకులు, మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ సమితి కరపత్రం ఆవిష్కరణ

**- గణేష్ ఉత్సవ సమితి ఆర్గనైజింగ్ కార్యదర్శి ముదిగంటి రవీందర్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో బుధవారం గణేశ నవరాత్రులు జరిగే విధి విధానాలతో కూడిన శ్రీగణేష్ ఉత్సవ సమితి కరపత్రాన్ని ఆవిష్కరించారు. గణేష్ ఉత్సవ సమితి ఆర్గనైజింగ్ కార్యదర్శి ముదిగంటి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ తేది 23 శనివారం రోజున సాయంత్రం ప్రతి గణేష మండపాల వద్ద సాయంత్రం ఏడు గంటలకు భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించాలని గణేశ మండప నిర్వాహకులను ఆయన కోరారు. రోజుల పాటు ప్రతి మండపాలు భక్తితో కూడిన పాటలను భజనలను నిర్వహించుకోవాలని, చివరి రోజు శోభయాత్ర భక్తిశ్రద్ధలతో క్రమశిక్షణతో మెలగాలని, సమయపాలన పాటించాలని, నిమజ్జనం రోజున మంచి అలంకరణ ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పాటు చేయబడిన గణేశ మండపములకు విశ్వహిందూ పరిషత్ తరపున బహుమతులు ఇవ్వబడునని ఆయన తెలిపారు. జగిత్యాల దాదాపుగా 700 పైగా గణేష్ మంటపాలు పెట్టడం జరిగాయని ప్రతి హిందూ బంధువులందరూ మండప నిర్వాహకులు సమన్వయంతో కలిసి కట్టుగా ఉండాలని తెలిపారు. మండపాల వద్ద ఏమన్నా సమస్యలు ఉంటే గణేశ ఉత్సవ సమితి దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యాలయంలో జగిత్యాల ఉత్సవ సమితి నాయకులు విశ్వహిందూ పరిషత్ నాయకులు, వివిధ క్షేత్రాల నుండి రాజకీయ క్షేత్రాల నుండి అందరూ పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

## రైతు సంఘం రాష్ట్ర క్లాసులను జయప్రదం చేయండి

**- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ఈనెల 22, 23, 24 తేదీల్లో కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు జరుగుతాయని, ఈ శిక్షణ తరగుతులకు అన్ని విధాల సహకరించి విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ముకుందలాల్ మిశ్రా భవన్‌లో వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకోవడం కోసం, వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, మద్దతు ధరలు, ధరణి సమస్యలు, కౌలు రైతుల సమస్యలు తదితర సమస్యలపై ఈ శిక్షణ తరగతుల్లో చర్చిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వాసుదేవ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూనిసెఫ్ సహకారంతో మరింత మెరుగైన సేవలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** తెలంగాణలో కేవలం కరీంనగర్ జిల్లా యంత్రాంగం సమన్వయంతో యూనిసెఫ్ జిల్లాను ఓడీఎఫ్ ప్లస్‌గా తీర్చిదిద్దుటలో సహకారం అందిస్తూ వస్తుందని, ఈ సంవత్సరం మరో అడుగు ముందుకు వేసి 209 అంగన్వాడీ కేంద్రాలకు రూ.28.05లక్షలతో వాష్ నీరు, పారిశుద్యానికి తమ వంతు ఆర్థిక సాయం అందించడం అభినందనీయమని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి పేర్కొన్నారు. డీడబ్ల్యూఓ కార్యాలయంలో యూనిసెఫ్ రాష్ట్ర ప్రతినిధి కాశీనాథ్, జిల్లా సమన్వయకర్త కిషన్ స్వామిలతో కలిసి జిల్లాలోని సీడీపీఓలు, ఏసీడీపీఓలు, సూపర్వైజర్లతో బాల స్వచ్ఛత మార్గదర్శకాలపై ఆన్లైన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ.. బాల స్వచ్ఛత నిర్దేశాలను అమలు పరుస్తూ, మన అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న పోషకాహార సౌకర్యాలతో పాటు పరిశుభ్రత తోడైతే తల్లి, పిల్లల ఆరోగ్యం మరింత మెరుగు పడుతుందని సూచించారు. ఈ ఆన్లైన్ సమావేశంలో సీడీపీఓలు సబిత, ఉమారాణి, కస్తూరి, భాగ్యలక్ష్మి, ఏసిడిపిఓలు మణెమ్మ, అరవింద, సూపర్వైజర్లు 30 మంది, స్వచ్ఛభారత్ సమన్వయకర్త రమేష్, యూనిసెఫ్ క్లస్టర్ ఫెసిలిటేటర్లు కళ్యాణి, రవీందర్, తాళ్ళ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గిరిజన రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో తక్షణమే చేర్చాలి

**- జాతీయ స్థాయి ఆదివాసీ గిరిజన మహాసభలో మాట్లాడిన భీమా సాహెబ్**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** తమిళనాడు రాష్ట్రంలోని నమక్కల్ జిల్లా కేంద్రంలో ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్(ఏఏఆర్ఎం) ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ స్థాయి గిరిజన మహాసభలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజు బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రతినిధుల పక్షాన తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పెంచిన 10 శాతం గిరిజన రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో తక్షణమే చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పుడు జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో దీనిపై తీర్మానం చేయాలని కోరారు. అందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రత్యేక గిరిజన చట్టాలను, హక్కులను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశవ్యాప్తంగా ఉన్న ఆదివాసీ గిరిజనులు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.



# విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి

**-విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



విఘ్నేశ్వరుని ఆశీస్సులతో రాష్ట్రంలోని రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం, రామన్నపల్లి, కొత్తపల్లి, జమ్మికుంటలో ఏర్పాటు చేసిన సుమారు 65 వినాయక మండపాలను బుధవారం ఆయన దర్శించుకున్నారు. నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రతి మండపం వద్ద తన వంతు ఆర్థిక చేయూతగా రూ. 5వేలను మండపాల నిర్వహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని, ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో మొదటి స్థానంలో నిలిపారని గుర్తు చేశారు. పోలీస్, విద్యుత్, మున్సిపల్ శాఖల అధికారుల సూచనలు పాటిస్తూ నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని వినాయక మండపాల నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్పర్సన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారపల్లి బిక్షపతి, గాజుల భాస్కర్, శ్రీపతి నరేష్ గౌడ్, కల్యల దీప్తి కిషన్ రెడ్డి, దేశిని రాధ సదానందం, బిఆర్ఎస్ నాయకులు, వినాయక మండపాల నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భీమా సాక్షిగా.. బిఆర్ఎస్ గెలుపుకు ధీమా ఇస్తున్నాం

**- ఎల్ఐసి ఏజెంట్ల భవన నిర్మాణానికి భూమి పూజ..**

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఎల్ఐసి ఏజెంట్లు బుధవారం హుజురాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ముందుగా ఏజెంట్ల భవన నిర్మాణానికి భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని ఎల్ఐసి ఏజెంట్లు చాలా కాలంగా ప్రభుత్వం నుండి ఆశిస్తున్న భవన నిర్మాణానికి స్థలం, నిధులను కేటాయించాలని ఎల్ఐసి ఏజెంట్లు ప్రభుత్వానికి చిరకాలంగా మొర పెట్టుకుంటున్నారు. దీనికి స్పందించిన విప్ కౌశిక్‌రెడ్డి హుజురాబాద్ కేసి క్యాంపు ప్రాంగణంలో ఎల్ఐసి ఏజెంట్ల భవన నిర్మాణానికి 10గుంటల స్థలాన్ని కేటాయించారు. భవన నిర్మాణానికి 50లక్షల రూపాయల నిధులు కేటాయించడంతో ఎల్ఐసి ఏజెంట్లు అత్యంత ఉత్సాహంతో వారి కుటుంబాలతో కలిసి వచ్చి కృతజ్ఞత సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా విప్ కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వరంగ సంస్థ అయిన (ఎల్ఐసి ఆఫ్ ఇండియా) జీవితభీమాలో లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉపాధి పొందుతు న్నారని, ఎల్ఐసి ఏజెంట్ల సాధక బాధకాలు వర్ణనాతీతంగా ఉంటాయని కౌశిక్‌రెడ్డి అన్నారు. ప్రతి వ్యక్తికి జీవిత భీమా పాలసీ అవసరమని, ఆ కుటుంబంలో పోషించే వ్యక్తి దురదృష్టవశాత్తు ఎదైన జరగరానిది జరుగుతే, జీవితా భీమా సంస్థ ఆదుకుంటుందని కౌశిక్‌రెడ్డి అన్నారు. ఏజెంట్లు గ్రామీణ ప్రాంతాలలో రైతులకు, రైతు కూలీలకు భీమాపై సంపూర్ణ అవగాహన కల్పించి, తక్కువ ప్రీమియంతో పాలసీదారునికి ఎక్కువ లాభం చేకూర్చేలా ఉండే పాలసీలను ఎంపిక చేసి, ఆ కుటుంబాలకు అండగా నిలబడాలని కౌశిక్‌రెడ్డి సూచించారు. సంవత్సరాల తరబడి జీవిత భీమా రంగంలో ఏజెంట్లుగా పనిచేస్తున్న వారికి తెలంగాణ ప్రభుత్వం అండగా నిలబడుతుందని, ఎల్ఐసి ఏజెంట్ల సహకారం ప్రభుత్వానికి ఎల్లవేళలా ఉండాలన్నారు. అనంతరం ఆశేశంగా



తరలివచ్చిన ఎల్ఐసి ఏజెంట్లు భీమా రంగంపై ఒట్టేసి చెబుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలోని ఎమ్మెల్యేగా పాడి కౌశిక్‌రెడ్డిని, ఎంపిగా బోయినపల్లి వినోద్‌కుమార్‌లను గెలిపిస్తామని చేతులు చాచి ధీమాగా ప్రమాణం చేసారు. అనంతరం ఏకగ్రీవ తీర్మాణం చేసి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు పంపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఇరుముల్ల రాణి సురేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, ఎల్ఐసి ఏజెంట్ల సంఘం పంజాల ప్రభాకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నర్సింహారెడ్డి, కోశాధికారి బాలసాని రవీందర్, ఎ వెంకటేశ్వర్లుతో పాటు వందలాది మంది ఎల్ఐసి ఏజెంట్లు పాల్గొన్నారు.

# మండలస్థాయి క్రీడలను ప్రారంభించిన ఎంఈవో

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:**

ఇల్లందకుంట మండలంలో మండలస్థాయి క్రీడా పోటీలను మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సిరిసేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో స్కూల్ గేమ్స్ అండర్-14, అండర్-17 ఖోఖో పోటీలను బాల బాలికలకు నిర్వహించారు. ఇట్టి పోటీలను మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్, సిరిసేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.ప్రణీత, ఎస్ఎంసి చైర్మన్ ఉప్పు దుర్గయ్యలు ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలలో సిరిసేడు, ఇల్లందకుంట, కేజీబీవి, టేకుర్తి మోడల్ స్కూల్, బూజునూరు పాఠశాలలకు చెందిన దాదాపు 360 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, ఇల్లందకుంట క్రీడా సమాఖ్య కన్వీనర్ సిహెచ్.శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పి.రాజు, సంపత్, రమేష్, పరుషరాములు, రాజశేఖర్, స్నేహలతలు పాల్గొన్నారన్నారు. అండర్ 14 బాయ్స్ మొదటి బహుమతి సిరిసేడు, ద్వితీయ బహుమతి ఇల్లందకుంట, బాలికల మొదటి బహుమతి ఇల్లందకుంట, అండర్



17 బాలికలు మొదటి బహుమతి సిరిసేడు, ద్వితీయ బహుమతి ఇల్లందకుంటలు గెలుచుకున్నాయని నిర్వాహకులు తెలిపారు.

# దివ్యాంగులకు అండగా ప్రభుత్వం

**- దివ్యాంగులు సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి**
**- అధికారులు అర్హులైన దివ్యాంగులను గుర్తించాలి**

**ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అండగా పనిచేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల నియోజకవర్గ దివ్యాంగులకు ఉచిత బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీని వాస్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులకు అండగా ముఖ్య మంత్రి కెసిఆర్ ప్రభుత్వం ఉన్నదని, రాష్ట్రంలో దివ్యాంగులను సకలాంగులు పెళ్లి చేసుకుంటే కళ్యాణలక్ష్మితో పాటు,అదనంగా లక్ష రూపా యలు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. దివ్యాంగులకు పెన్షన్ రూ.3 వేల నుండి రూ.4వేల వరకు పెంచిన ఘనత కెసిఆర్‌దే అని దేశంలో ఇంత పెద్ద మొత్తంలో ఎక్కడ పెన్షన్ ఇవ్వడం లేదని అన్నారు. డిగ్రీ సర్టిఫికేట్ కలిగి



ఉన్న దివ్యాంగులకు త్రీవీల్ స్కూటర్లను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పథకాలలో దివ్యాంగులకు సముచిత స్థానం ఉందని గృహలక్ష్మి, డబుల్ బెడ్‌రూం ఇండ్లలో 5 శాతం దివ్యాంగులకే వర్తిస్తా యని అర్హులైన ప్రతి దివ్యాంగులకు ఇల్లు మంజూరు అయ్యే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చుక్క నవీన్, డిడబ్యూఓ నరేష్, అధికారులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## జిల్లా క్రీడా పోటీలకు మల్యాల విద్యార్థులు ఎంపిక

**మల్యాల, ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో జరగనున్న స్కూల్ ఫెడరేషన్ క్రీడా పోటీలలో మల్యాల మండలం జట్టుకు మల్యాల బాలుర పాఠశాల నుండి 14 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ విశ్వ ప్రసాద్ తెలిపారు. మల్యాల పాఠశాల చెందిన గణేష్, వినోద్, రామ్ చరణ్, రాకేష్, శివాజీ, రోహిత్, సుదర్శన్, మహేష్, ఇలియాస్ సోహెల్ హుస్సేన్, అక్షయ్, చరణ్, తేజ, అఖిల్ ఎంపికైనరని, జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైన వీరిని ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు సతీష్ బాబు, ఉపాధ్యాయులు రవీందర్, శ్రీధర్, ఎంఈవో శ్రీనివాస్ అభినందించారు.

## మండల స్థాయి క్రీడలను ప్రారంభించిన ఎంఈవో శ్రీనివాస్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర మైదానంలో స్కూల్ గేమ్స్ అండర్-14, అండర్-17 సంవత్సరాలు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ క్రీడాలలో బాలురకు పోటీలను జమ్మికుంట మండల విద్యాధికారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర ప్రధానోపాధ్యాయులు సదానందం ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలలో జమ్మికుంట మండలం లోని జెడ్పిహెచ్ఎస్ వావిలాల, కొత్తపల్లి, కోరపల్లి, బాలికల పాఠశాల జమ్మికుంట, సోషల్ వెల్ఫేర్ జమ్మికుంట, మడిపల్లి, సెయింట్ థామస్ పాఠశాలలకు చెందిన దాదాపు 360 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, జమ్మికుంట క్రీడా సమాఖ్య కన్వీనర్ బి. రేణుక తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ప్రేమలత, బాపూరావు శేఖర్, సత్యనారాయణ, శ్రీను, కేజీబివి ఉమ, సుమన్, రాజేందర్‌లు పాల్గొన్నారు.

## పటేల్స్ ఆధ్వర్యంలో అన్నదానం

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

వినాయక నవరాత్రుల్లో భాగంగా పట్టణంలోని గాజులపేట పటేల్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మంటపం వద్ద బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు దుగ్గి సంజీవ్, మోసలి ప్రశాంత్, అనిల్, మహేష్, శేఖర్, విజయ్, నవీన్, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

# నల్లబ్యాడ్జీలతో ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరసన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి యాజమాన్యం హైదరాబాద్ హెడ్ ఆఫీస్‌లో పర్చేస్, మార్కెటింగ్, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లలో జూనియర్ అసిస్టెంట్ పోస్టులను అవుట్ సోర్సింగ్ ద్వారా తీసుకోవడానికి టెండర్ ఇవ్వడాన్ని నిరసిస్తూ బుధవారం ఎఐటియుసి ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ మేరకు ఓసిపి 3లో ప్రాజెక్ట్ ఆఫీసర్‌కు, వికెపిమైన్‌లో ప్రాజెక్ట్ ఆఫీసర్‌కు, జిఎం ఆఫీస్‌లో డిజిఎం పర్సనల్‌కు, సిహెచ్‌పిలో ఓఎస్‌కు, స్టోర్స్‌లో డిజిఎంకు ఈ సందర్భంగా వేర్వేరుగా వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఎల్.ప్రకాష , కె.రాజారత్నం, జిగురు రవీందర్, బి.అన్నారావు మాట్లాడుతూ సింగరేణిలో హయ్యర్ ఎడ్యూకేషన్ కలిగిన ఉద్యోగులు వేల మంది ఉండగా, అవుట్ సోర్సింగ్ ద్వారా టెండర్ ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. కంపెనీలో గల ఖాళీలను యాక్టింగ్ చేస్తున్న ఇంటర్నల్ ఉద్యోగులలో నింపాలని డిమాండ్ చేశారు. బయట వారిని తీసుకోవడానికి ప్రయత్నిస్తే జరుగబోయే పరిణామాలకు యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. కార్యక్రమాల్లో నాయకులు గంధం సాంబ శివ రావు, ఆవుల రవి కుమార్, సెగ్గెం శంకర్, మామిడి మహేందర్, బొంత రాజు, ఎస్.కిరణ్ కుమార్, సిహెచ్.మహేందర్, ఎజ్జ రాజయ్య, తాళ్లపల్లి నారాయణ, అమృత్ రామ్, అల్లి రమేష్, కుమారస్వామి, సంతోష్ కుమార్, తిరుపతి, ఆనంద చారి, శివ శంకర్, నారాయణ తదితరులున్నారు.



# ప్రారంభానికి సిద్ధంగా కెడిసిసి బ్యాంక్

**-తీరనున్న రైతుల కష్టాలు**

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలో కెడిసిసి బ్యాంక్ ప్రారం భోత్సవానికి ముస్తాబయింది. ఏళ్ల తరబడి బ్యాంక్ ఏర్పాటు కోసం ప్రజా ప్రతినిధులు చేసిన ప్రయత్నాలు సఫలమయ్యాయి. మండల కేంద్రంలో బ్యాంక్ లేకపోవడంతో చందుర్తి, సనుగుల సహకార సంఘ పరిధిలో రైతులు రుద్రంగి బ్యాంక్‌కు వెళ్లే పరిస్థితి ఏర్పడింది. చందుర్తి మండల కేంద్రంలో బ్యాంక్ ఏర్పాటు చేయడంతో రైతు లకు దూర భారం తగ్గనుంది. ఈ బ్యాంక్‌ను ఈ నెల 22వ తేదీన ప్రారంభించేందుకు జిల్లా బ్యాంక్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, స్థానిక ఎమ్మెల్యే రమేష్‌బాబు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ ఈ బ్యాంక్‌ను ప్రారంభం చేయను న్నారు. బ్యాంక్ ప్రారంభోత్సవం ఏర్పాట్లను సింగల్ విండో చైర్మన్లు జలగం కిషన్ రావు, తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, జిల్లా కెడిసిసి బ్యాంక్ మెనేజర్ హనుమంత రావు, చందుర్తి మెనేజర్ అజయ్, సీఈవోలు గంగారెడ్డి, శ్రీ వర్ధన్‌లు బుధవారం పరిశీలిం చారు. ఏది ఏమైనా కెడిసిసి బ్యాంక్ ఏర్పాటుతో రైతులకు పూర్తి స్థాయిలో ఇబ్బందులు తొలగనున్నాయి.



# సర్క్యూలర్‌ను వెంటనే రద్దు చేసి, సింగరేణి ఉద్యోగులచే భర్తీ చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో ఔట్ సోర్సింగ్ ద్వారా హైస్కిల్డ్ సిబ్బందిని తీసుకునే సర్క్యూలర్‌ను వెంటనే రద్దు చేసి, సింగరేణి ఉద్యోగులచే వాటిని భర్తీ చేయాలని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ డిమాండ్ చేశారు. సింగరేణి భవన్ హైదరాబాద్‌లో ఫైనాన్స్, మార్కెటింగ్, పర్చేస్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న నలుగురు వ్యక్తులు కావాలని కంపెనీ నీట్ ద్వారా టెండర్ కోరిందని, అక్కడ చేసేది క్లారికల్ జాబ్ అయిన హైస్కిల్ అని భూటకపు మాటలు చెప్పి, ఔట్ సోర్సింగ్ ద్వారా టెండర్ ప్రక్రియ పిలుస్తుందని, సింగరేణిలోనూ హైస్కిల్ అభ్యర్థులు ఉన్నారని, యాజమాన్యం మనవాళ్లను కాదని ప్రైవేట్ ఔట్ సోర్సింగ్ ద్వారా తీసుకోవడం అన్యాయమని, ఈ చర్యలను ఆయన ఖండించారు. అలాగే కాంట్రాక్ట్ టెండర్ ప్రక్రియను వెంటనే రద్దు చేసి, సింగరేణి ఉద్యోగులతో ఆ ఖాళీలను భర్తీ చేయాలని ఐఎన్‌టియుసి తరుపున డిమాండ్ చేశారు. దీనిపై సింగరేణి సిఅండ్ఎండి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.



# ప్రధాని మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని మార్కండేయకాలనీలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో రామగుండం నియోజక వర్గ మహిళా మోర్చ ఆధ్వర్యంలో ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశ పెట్టడాన్ని స్వాగతిస్తూ, హర్షం వ్యక్తం చేస్తూ, తెలంగాణ రాష్ట్ర బిజెపి మహిళా మోర్చ కార్యవర్గ సభ్యురాలు సౌమారపు లావణ్య అరుణ్ కుమార్, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు కుసుమ, మాజీ మేయర్ జాలి రాజమణి, కార్పొరేటర్ దుబాసి లలిత మల్లేష్ ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ మహిళా మోర్చ మండల అధ్యక్షురాల్లు, ప్రధాన కార్యదర్శులు, బూత్ అధ్యక్షులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అథ్లెటిక్ కంటెవాడ రాధకు అభినందనలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



మలేషియాలోని కౌలాలంపూర్‌లో సెప్టెంబర్ 16, 17 వరకు జరిగిన 35వ మలేషియన్ ఇంటర్నేషనల్ ఓపెన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొని, స్వదేశానికి తిరిగి వచ్చిన అథ్లెటిక్ కంటెవాడ రాధకు పలువురు అభినందనలు తెలిపారు. కంటెవాడ రాధ ఈ ఈవెంట్‌లో నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఇండియా తరుపున మహిళా 45-49 వయస్సు విభాగంలోపరుగు పందెం 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్ల పోటీలలో పాల్గొన్నారు. అనారోగ్యం, సరైన తర్ఫీదు లేక పథకం సంపాదించలేదని, దేశం నుంచి ఎన్నికై పాల్గొనడం సంతోషకరమని, గర్వంగా ఉందని, రాబోయే కాలంలో మరింత శ్రమించి, దేశం పరువు నిలబెడుతానని తెలిపారు.

# కబడ్డీ పోటీలు ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆర్జీ 1 ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్విభాగాల వార్షిక క్రీడా పోటీలలో భాగంగా బుధవారం కబడ్డీ పోటీలు ప్రారంభం అయ్యాయి. ముఖ్య అతిథిగా అసోసియేషన్ చీఫ కో ఆర్డినేటర్, ఎజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ హాజరై కొబ్బరి కాయ కొట్టి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలను జిడికె 1, 11 గ్రూపులు, పలు డిపార్ట్‌మెంట్‌ల ఉద్యోగులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ కార్యదర్శి బంగారు సారంగపాణి, సూపర్ వైజర్ రమేష్, కో ఆర్డినేటర్ రాజయ్య, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి వార్త

# విఘ్నేశ్వరుని మండపాలను దర్శించుకున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా గోదావరిఖని 43వ డివిజన్ రమేష్ నగర్‌తోపాటు పలు ఏరియాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల్లోని విఘ్నేశ్వరులను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామగుండం నియోజక వర్గ ప్రజలను సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని వేడుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలకు చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముస్తాఫా, బిసి సెల్ కార్పొరేషన్ అధ్యక్షులు గట్ల రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

# చిరుత పులి దాడిలో మేక మృతి

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం కిష్టంపేట-బండపల్లి గ్రామ శివారులో మల్లన్న గుట్ట ప్రాంతంలో కిష్టంపేట గ్రామానికి చెందిన నాగుల దేవయ్య అనే గొర్రెల కాపరి తన గొర్లను మేపేందుకు గుట్ట ప్రాంతానికి వెళ్లగా, ఇందులో ఒక మేక కనిపించకపోవడంతో బుధవారం అటవీ ప్రాంతంలో వెతుకగా, మేక మృతి చెంది కనిపించినట్లు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ తెలిపాడు. చిరుత పులి దాడిలో మేకల మృతి చెందడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ విషయమైనా అటవీ శాఖ అధికారులను వివరణ కోరగా, చిరుతపులి సంచారం పాదాల ఆధారంగా విచారణ చేపట్టి నిర్ధారిస్తామని అన్నారు. ఇది ఇలా ఉండగా, ఎలుగుబంటి దాడి చేసి ఉండవచ్చని రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమంపై అధికారులతో జిఎం సమీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త.



స్వచ్ఛత పక్వాడా కార్యక్రమం ఈ నెల 16వ తేదీ నుంచి మొదటి దఫాగా సెప్టెంబర్ 30 వరకు, రెండవ దఫాగా అక్టోబర్ 2 నుంచి 31 వరకు వేడుకలను నిర్వహించాలని సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని అన్ని గనుల ఏజంట్స్, మెనేజర్స్, వివిధ విభాగాల అధికారులకు ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు జిఎం కార్యాలయంలోని సమావేశం మందిరంలో వారితో జిఎం సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఆర్జీ 1 పరిధిలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్స్‌ను అందంగా తీర్చిదిద్దినట్లుగా ఆఫీసులను సర్దుకోవాలని, సింగరేణి రెసిడెన్షియల్ కాలనీలో, ఆసుపత్రులలో పరిశుభ్రత పర్యావరణం, కాలుష్య నివారణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. స్వచ్ఛత గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రాంమ్మూర్తి, ఏజంట్ సైదులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎజిఎం పర్సనల్ లక్ష్మినారాయణ, అధికారులు మదన్ మోహన్, ఆంజనేయులు, ఆంజనేయ ప్రసాద్ తదితరులున్నారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బిఆర్ అంబేద్కర్

**- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**
**- కరీంపేటలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే**

శంకరపట్నం, ప్రభాత వార్త:



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిట పెన్నిది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. శంకరపట్నం మండల పరిధిలోని కరీంపేట గ్రామంలో ఎంపిటిసి గాండ్ల తిరుపతి, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మానకొండూరు నియోజకవర్గం అధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు బొజ్జ రాజయ్య ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ విగ్రహా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై అంబేద్కర్ విగ్రహం అవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ ఒక్కరివాడు కాదు అందరి వాడని, ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ, పేద కుటుంబాల ఆశాజ్యోతి అని, నేటితరం యువతి, యువకులు అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదవి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు. అంబేద్కర్ రాసిన ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఆయన సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో భాగంగా గ్రామానికి సిసి రోడ్లను, మహిళా భవనాలను, అంబేద్కర్ భవనాలను, కళ్యాణ లక్ష్మి ద్వారా లక్ష 16 రూపాయల చెక్కులను, రుణమాఫీలను, రైతు భీమా ద్వారా ఐదు లక్షల రూపాయలు గ్రామంలో అభివృద్ధి చేశానని, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో తీసుకువచ్చానని ఆయన తెలిపారు. కాగా ముత్తారం గ్రామంలో వివిధ పార్టీల నుండి యువకులు ఎమ్మెల్యే రసమయి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువాలు కప్పి



పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపిపి పులికోట రమేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పల్లె సంజీవ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, సొసైటి చైర్మన్లు పొద్దుటూరి సంజీవ రెడ్డి, మధుకర్ రెడ్డి, గుర్రాల తిరుపతి రెడ్డి, గ్రామ సర్పంచ్ వనపర్తి మల్లయ్య, అంబేద్కర్ విగ్రహ దాత చౌడమల్ల వీరస్వామి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, బిఆర్ఎస్ నాయకులు ఉమ్మెత్తల సతీష్ రెడ్డి, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, దళిత సంఘాల నాయకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అవయవ దానం ఆలోచన చాల గొప్పది

**-జెడ్పీ చైర్మన్ పుట్ట మధు**

రామగిరి-ప్రభాతవార్త



అవయవ దానం చేయాలనే ఆలోచన కొందరికే వస్తుందని,అలాంటి ఆలోచన చాల గొప్పదని జెడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు.రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన చెక్క శంకరయ్య హైదరాబాద్ లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా ఆయన అవయవాలు దానం చేశారు.గొప్పగా ఆలోచన చేసి శంకరయ్య ఆవయవాలు దానం చేసిన కుటుంబ సభ్యులను పుట్ట మధుకర్ అభినందించారు.వారిని శాలువాతో సన్మానించారు.ప్రతి ఒక్కరూ అవయవ దానం చేయాలని,అలా చేయడం ద్వారా మరో ఐదు జీవితాలకు వెలుగులు అందించిన వారవుతారని ఆయన పేర్కొన్నారు.అనంతరం శంకరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఉచిత కంటి పరీక్ష శిబిరానికి విశేష స్పందన

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శరత్ మ్యాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటి కంటి ఆసుపత్రి హన్మకొండ వారిచే ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు.సర్పంచ్ కొండవేణ ఓదెలు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్ష శిబిరానికి విశేష స్పందనలభించింది.దాదాపు 100 మంది కంటి పరీక్ష చేయించుకోగా పది మందికి కంటి ఆపరేషన్ ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా తమ హాస్పిటల్ లో చేస్తామని వైద్యులు తెలిపారు.మిగతా వారికి వివిధ రకాల సలహాలు,సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైద్యులు అమోగ్,కైన్సిలర్ రాజు,కార్యదర్శి సంతోష్,స్థానికులు గద్దల శంకర్,వేగోళపు శ్రీనివాస్,జంగిటి సంధ్య,ముప్పిడి నాగేష్ ప్రజలు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్య కార్మికుల సంక్షేమ ప్రభుత్వ లక్ష్యం

**-మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి**

మానకొండూర్, ప్రభాతవార్త :



మత్స్య కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అన్నారు. గ్రామంలో మత్స్య కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేసిన చేపపిల్లలను ఎమ్మెల్యే రమసయి బాలకిషన్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. తెలంగాణ వచ్చాక పల్లెలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్గౌడ్, సర్పంచ్‌లు బోట్ల కిషన్, పృథ్వీరాజ్, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, నెల్లి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## గంగారెడ్డిని కలిసిన గడ్డం నాగరాజు

మానకొండూర్, ప్రభాతవార్త :



కరీంనగర్ పార్లమెంట్ ప్రభారి పెద్దోళ్ల గంగారెడ్డిని కరీంనగర్‌లో బుధవారం మానకొండూర్ బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు బాస సత్యనారాయణ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, కళ్లెం వాసుదేవరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, గన్నేరువరం మండల ప్రెసిడెంట్ నగనూరు శంకర్, ఉప్పల రఘు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## కార్యకర్తలకు అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యే దాసరి

ఎలిగేడు,ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని పెద్దపల్లి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎలిగేడు మండలం ర్యాకేల్‌దేవ్‌పల్లె గ్రామానికి చెందిన దుర్గం త్రిమూర్తి ప్రమాదవశాత్తు మరణించగా టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా కింద మంజూరైన రెండు లక్షల చెక్కును మృతుని తండ్రి దుర్గం నరసయ్యకు అందజేశారు. అనంతరం గ్రామంలోని గణపతులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయేందర్‌రెడ్డి,ఎంపిటిసి కొత్తిరెడ్డి ప్రేమలత,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాడ కొండల్‌రెడ్డి,నాయకులు మండిగ రాజనరసయ్య, వినోద్,తిరుపతి,కోమల్‌రెడ్డిలతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముప్పిరితోటలో విష జ్వరాలు మంచాల పడిన పలువురు రోగులు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామంలో విషజ్వరాలు ప్రబలి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైద్య సిబ్బంది అధికారుల నిర్లక్ష్యం చేయడంతో ఇంటింటికి విషజ్వరాలు బారిన పడి ఆసుపత్రులు చుట్టూ తిరుగుతున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు. మురికి కాలువలో చెత్తాచెఆరం పేరుకుపోయి దోమలు వృద్ధి చెంది విష జ్వరాలు వలన రోగులు,కరీంనగర్, ఎద్దపల్లి ఆసుపత్రులలో చికిత్సలు చేయించకుంటున్నారు. గ్రామంలో విషజ్వరాలతో బాధపడుతున్న డెంగ్యూ లక్షణాలు కనబడ్డ పెద్దపల్లి ఆసుపత్రిలో టెస్టులు చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

## భాదిత కుటుంబాలను పరామర్శించిన పుట్ట మధు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం లోని బేగంపేట గ్రామంలో సుద్దాల బాణమ్మ మరియు బరుపటి శంక రమ్మలు ఇటీవలె మరణించగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నిళులర్పించిన జెడ్పీ చైర్మన్ పుట్ట మధు.ఈ సంధర్భంగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోస కల్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, గౌడ కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిల్లాషాపూర్ గ్రామంలో జన్మించిన వీర యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని, అందరూ అతన్ని పాపన్న గౌడ్, పాపన్న దొర అని పిలిచే వారని, పాపన్న ఎల్లమ్మకు పరమ భక్తుడని, అతను శివున్ని కూడా ఆరాధించే వాడని, తల్లి కోరిక మేరకు గౌడ వృత్తిని స్వీకరించాడని, పాపన్న గౌడ్ మొట్ట మొదటి బహుజన వీరుడు బహుజన చక్రవర్తి బహుజన నాయకుడు అని పిలిచే వారని తెలిపారు. గౌడ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడని, శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, సర్వాయి పాపన్న కూడా తెలంగాణలో జాగేదారులు, మొగల్ చక్రవర్తి పాలన అంతమొందించడానికి పోరాడనని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి బండారి



స్రవంతి శ్రీనివాస్ గౌడ్, ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, కొయ్యడ సతీష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, పడాల అజయ్ గౌడ్, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, దూలం సతీష్ గౌడ్, తోడేటి తిరుపతి గౌడ్, బుర్ర అంజయ్య గౌడ్, సుద్దాల సతీష్ గౌడ్, బాలస్వామి సతీష్ గౌడ్, కొండ సుజాత గౌడ్, బాలసాని శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

## పిఆర్‌సి కమిటీ వేసి ఐఆర్ ప్రకటించాలి

చందుర్తి, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు వేతన సవరణ చేయాలని, ఇప్పటికే ఆలస్యమైన పిఆర్‌సి కమిటీని తక్షణమే నియమించాలని, అలాగే కమిటీ రిపోర్టు వచ్చే వరకు ఐఆర్‌ను ప్రకటించాలని టిపిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారున. చందుర్తి మండలంలో టిపిటిఎఫ్ సభ్యత్వ కార్యక్రమాన్ని చందుర్తి, మూడపల్లి, మల్యాల, జోగాపూర్, సనుగుల పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూత గత పిఆర్‌సి గడువు ముగిసిందని, ఇప్పటికే కొత్త పిఆర్‌సి అమలులోకి రావాలని, కానీ ప్రభుత్వం కనీస కమిటీ కూడా వేయలేదని అన్నారు. ప్రభుత్వం తక్షణమే పిఆర్‌సి కమిటీ వేయాలని, ఐఆర్‌ను ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బిల్లులను వెంటనే మంజూరు చేయాలని అన్నారు. ఒకటో తారీఖునే వేతనాలు చెల్లించాలని,




బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు విక్కుర్తి అంజయ్య, చందుర్తి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహేష్, తాటికొండ సంజీవ్, నాయకులు బొజ్జ కృష్ణ, కృష్ణ చైతన్య, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్, విక్కుర్తి లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## బిజెపి ముత్తారం మండల అధ్యక్షులుగా పెయ్యాల కుమార్

ముత్తారం, ప్రభాతవార్త.



బిజెపి ముత్తారం మండల అధ్యక్షులుగా పెయ్యాల కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ బుధవారం ఆయనకు నియామకపు ఉత్తర్వులు అందజేశారు. తనను మండల అధ్యక్షునిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్‌కు, సహకరించిన జిల్లా ఇన్‌చార్జి రావుల రామ్‌నాథ్‌కు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్, అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్ రావు, జిల్లా అధికార ప్రతినిధి, మండల ఇన్‌ఛార్జి పోతరవేణి క్రాంతి కుమార్‌కు, అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, మండల ఇన్‌ఛార్జి బిరుదు గట్టయ్యకు పెయ్యాల కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని, మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసి సునీల్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మంథని మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి, మంథని మండల ఇన్‌ఛార్జి తోట మధూకర్, సీనియర్ నాయకులు అమ్ము శ్రీనివాస్, మూగ మల్లేస్, కోరబోయిన మల్లికార్జున్, చీదురాల మధూకర్, గురవేష్ తదితరులున్నారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్లను వేగంగా పూర్తి చేయాలి

**- మున్సిపల్ చైర్మన్ మాధవి రాజు**

వేములవాడ, ప్రభాతవార్త.



వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను వేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ మాధవి రాజు అన్నారు. వేములవాడ పట్టణంలోని చెరువులో నిమజ్జనం చేసేందుకు మున్సిపల్ కమీషనర్, డీఎస్పీ నాగేంద్ర చారి, పట్టణ సిఐ, కౌన్సెలర్‌తో కలిసి చైర్మన్ మాధవి బుధవారంచెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో గుంతలు లేకుండా రహదారుల మరమ్మత్తులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 27 బుధవార రోజున నిమజ్జన కార్యక్రమం ఉన్నందున పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. వినాయక విగ్రహాలు తరలి వచ్చే దారుల్లో లైట్లను ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. డీఎస్పీ నాగేంద్ర చారి మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని అన్నారు. రాత్రి 12గంటల లోపు నిమజ్జనం పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అన్వేష కుమార్, పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, కౌన్సెలర్లు నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, నరాల వేఖర్, ఇప్పపూల అజయ్ తదితరులున్నారు.

## అడవీ శ్రీరాంపూర్‌లో మెగా హెల్త్ క్యాంప్

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో హోమియో వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణితో కలిసి సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా బుధవారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా 105 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వర పీడితుల నుంచి బ్లడ్ శాంపిల్స్ సేకరించి, ల్యాబ్‌కు తరలించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి దీప్తి, లావణ్య, పిహెచ్‌ఎన్ లలిత, ల్యాబ్ టెక్నీషియన్ అనిల్, సూపర్ వైజర్ వీరేష్, పశుల శ్రీనివాస్, ఎఎన్‌ఎంలు రమ, ఆశాలు ఉయ్యాల రజిత, శశి, జ్యోతి, సుజాత, ఎంపిటిసి సభ్యురాలు దొడ్డ గీతారాణి బాలాజీ పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్


చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల మూడపల్లి గ్రామానికి చెందిన పెంట శ్రీకాంత్‌ను యూత్ కాంగ్రెస్ చందుర్తి మండల ఉపాధ్యక్షులు నియమిస్తూ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనాథ్ బుధవారం ఉత్తర్వులుజారీ చేశారు. ఇట్టి నియామక పత్రాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్, జడ్పిటిసి నాగం కుమార్‌లు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ అధికారంలోకి రావాలంటే యువత ఉత్సాహంగా పని చేయాలని సూచించారు. 2024 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అధికారమే లక్ష్యంగా తనవంతు కృషి చేస్తానని శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు న్యాత నవీన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంతపురి బాలక్రిష్ణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మెరుపుల రాజేందర్ గౌడ్, కార్యదర్శి నవీన్ తదితరులున్నారు.

## చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రామస్వామి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా చింతపంటి రామస్వామిని నియమిస్తూ టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ నాపై నమ్మకంతో రెండవ సారి పార్టీ అధ్యక్షులుగా నియమకానికి సహకరించిన పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. 2024 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అధికారమే లక్ష్యంగా తనవంతు కృషి చేస్తానని అన్నారు. రెండవసారి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా నియామకమైన రామస్వామిని పలువురు అభినందించారు.

## గణేష్ నిమజ్జనానికి విస్తృతంగా ఏర్పాట్లు

- పెద్దపల్లి సిఐ అనిల్ కుమార్
- రూట్ మ్యాప్‌ను పరిశీలించిన అధికారులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



గణేష్ నవరాత్రి ఉత్సవాలను ముగించుకొని నిమజ్జనం చేసేందుకు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు పెద్దపల్లి సిఐ అనిల్ కుమార్ అన్నారు. బుధవారం పెద్దపల్లి అయ్యప్ప ఆలయం నుంచి అమర్ నగర్, మసీద్, జెండా చౌరస్తా వరకు అధికారులతో కలిసి రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. నిమజ్జనం సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. వారి వెంట మున్సిపల్ కమీషనర్ వెంకటేష్, పెద్దపల్లి ఎస్ఐ మహేందర్ యాదవ్, పోలీసు, విద్యుత్ వాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకంతో ప్రతి మహిళకు ఆర్థిక భరోసా

## మంథని వార్త

### కాంగ్రెస్‌పార్టీ 6 గ్యారెంటీ కార్డు పథకాలతో ప్రజల్లో సానుకూలత

మంథని - ప్రభాతవార్త

కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ ప్రజల కోసం ప్రవేశపెట్టే 6గ్యారెంటీ కార్డుల పథకాలపైన ప్రజలు సానుకూలంగా ఉన్నారని మహాలక్ష్మి పథకంలో ప్రతి మహిళకు ఆర్థిక భరోసాఅందిస్తామని టిపిసిసి మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం రాత్రి మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేట గ్రామంలో ఆయన ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ కార్డుల పంపిణీ చేపట్టారు. ఈ సందర ్భంగా ఆయన మహిళలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్థిక భరోసాను అందిస్తామన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్‌లోని తుక్కుగూడలో జరిగిన విజయబేరి బహిరంగ సభ లో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన అభయ హస్తం, మహాలక్ష్మిపథకం, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మఇండ్లు, చేయూత, యువవికాసం లాంటి 6 గ్యారెంటీ కార్డుల పథకాన్ని ప్రకటించారని దీనిని రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లోని ప్రజలకు చేరేవిధంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషిచేయాలన్నారు. రాష్ట్రంలోలని పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌పార్టీకి దక్కిందన్నారు. రాష్ట్ర ంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే 100రోజుల్లో గ్యారెంటీ కార్డుల్లో చెప్పిన ప్రకారం హామిలన్నీ అమలు చేస్తుందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వార ప్రతి మహిళకు ప్రతినెల రూ.2,500 అదేవిధంగా రూ.500గ్యాస్ సిలెండర్ రైతు భరోసా కింద ప్రతిసంవత్సరం రూ.15వేలు, కౌలు రైతులకు రూ.12వేలు అదేవిధంగా వ్యవసాయ కూలీలకు వరిపంటలకు రూ.500బోనస్



ఇస్తామన్నారు. గృహజ్యోతి కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా ఇస్తామని ఇందిరమ్మ ఇండ్లు, ఇంటిస్థలం గృహనిర్మాణానికి రూ.5లక్షలు అందించటానికి కా ంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. యువవికాసం కింద ప్రతివిద్యార్థికి రూ.5లక్షలు విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు ద్వార ప్రతి పేదవిద్యార్థికి నాణ్యమైన విద్యను ఉచితంగా అందించనున్నామని ఆయన అన్నారు. చేయూత కింద ప్రతినెల రూ.4వేల పెన్షన్‌తో పాటు రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమను కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మంథని నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపన ఉపాధికల్పన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్,వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, కాంగ్రెస్ నాయకులు గుండా రాజు,శమీమ్‌ఖాన్, ఎరుకల ప్రవీణ్, సబ్బని సమ్మయ్యతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## శాంతియుత ఎన్నికల నిర్వాహణకు రాజకీయపార్టీలు సహకరించాలి

మంథని - ప్రభాతవార్త

మరో రెండునెలల్లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణలో మంథని నియోజకవర్గం పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు పూర్తిస్థాయిలో అధికారులకు ఎన్నికల ప్రక్రియకు శాంతియుతంగా సహకరించాలని మంథని ఆర్డీవో హనుమ నాయక్ అన్నారు. బుధవారం మంథని ఆర్డీవో కార్యాలయంలో ఆయన అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలోని 288 పోలింగ్ కేంద్రాలకు బూత్ లెవల్ ఏజెంట్లు ఒక్కొక్క బూత్‌కు ఒక ఏజెంట్‌ను పార్టీ నుండి



నియమించాలని ఆయన సూచించారు. ఏమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలన్నారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిఎస్పీ, సిపిఎం, నాయకులు అదేవిధంగా 10మండలాలకు సంబంధించిన తాహసీల్దార్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విజయసాయి విద్యార్థులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

ఖేలో ఇండియా రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పట్టణానికి చెందిన శ్రీ విజయసాయి సెంట్రల్ హై స్కూల్ విద్యార్థులు 400 మీటర్ల విభాగంలో పుల్ల నందిని, షార్ట్ పుట్‌లో బొడ్డ ఆశ్రితలు ఎంపిక కాగా వారిని స్కూల్ యాజమాన్యం బుధవారం బుధవారం ఘనంగా సన్మానించారు. ఈనెల 21న హనుమకొండలో జరగబోయే ఖేలో ఇండియా అథ్లెటిక్స్‌లో విజయం సాధించాలని కోరారు. అలాగే రాష్ట్ర స్థాయికి ఎంపిక అవడం స్కూల్‌కి గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కపిల్‌గౌడ్, పిఇటిలు నాగేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ పోటీల్లో ఖోఖో ప్రథమ స్థానం

కోనరావుపేట,ప్రభాతవార్త

జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ పోటీల్లో ఖోఖో రెండు విభాగాల్లో కోనరావుపేట జట్టు ప్రథమ స్థానం సాధించినట్లు పీఈటీ ఖాజామోహినొద్దీన్ తెలిపారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ పోటీల్లో బాలుర అండర్-14, బాలుర అండర్-17 ఖోఖో పోటీల్లో కోనరావుపేట జట్టు ప్రథమ బహుమతి సాధించిందన్నారు. ఈ జట్టులో ధర్మారం పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచినందుకు వారికి ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సర్పంచ్ గున్నాల అరుణ, హెచ్ఎం మురళి నాయక్‌తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి

రామగిరి-ప్రభాతవార్త

అంగన్‌వాడీ ఉద్యోగులు గత పది రోజులుగా చేస్తున్న సమ్మెను దృష్టిలో పెట్టుకొని వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపు మేరకు రామగిరి మండలంలోని తహశీల్దార్ కార్యాలయం మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు.ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన సమ్మె చేపట్టి పెద్ద ఎత్తున్న నినాదాలు చేశారు.అనంతరం ఎమ్మార్వో,ఎంపీడీఓ కు మెమోరాండం అందజేశారు.వీరికి సిఐటీయూ నాయకులు సంఘీబావం తెలిపారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ ఉద్యోగులు మాట్లాడుతూ గత పది రోజుల నుండి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న నిరసన సమ్మెను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఓ వైపు మేము న్యాయమైన డిమాండ్ల కోసం విధులు మానేసి కడుపు చేత పట్టుకొని రోడ్లమీదకు వచ్చి నిరసన వ్యక్తం చేస్తుంటే మరోవైపు ఇతరేతర వ్యక్తులతో మా పై అధికారులు మా స్కూల్ తాళం పగలగొట్టి మా సెంటర్లను నడిపించడం పట్ల మా మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు.అదేవిధంగా నేటి సమాజంలో ఆకాశాన్నంటుతున్న ధరలతో చాలీచాలని జీతాలతో బ్రతకడమే కష్టంగా ఉన్న తరుణంలో,ఆరోగ్య సమస్యలు,పిల్లల చదువులు,కుటుంబ బాధ్యతలు వీటన్నింటిని దృష్టిలో



పెట్టుకొని మా ఉద్యోగాలను పర్మనెంట్ చేసి కనీస వేతనం 26000 ఇవ్వాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని,ఉద్యోగ భద్రత,ప్రమాద భీమా,సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించి,పని భారం తగ్గించాలని అన్నారు.మమ్మల్ని ప్రతి ప్రభుత్వ కార్యక్రమాలకు ఉపయోగించుకుంటున్నారని,ఇచ్చేది గోరంతా చేసేది కొండంత అన్న విధంగా మా ఉద్యోగాలు ఉన్నాయని అన్నారు.అయినప్పటికీ మేము ఎక్కడాకూడా వెనుకాడలేదని దయచేసి ఇప్పటికైనా మా న్యాయమేన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.లేని యెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున రాస్తారోకోలు,ధర్నాలు చేపడతామని దేనికైనా వెనుకాడబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వనజారాణి,కృష్ణ కుమారి,జయసుధా,శోభా,సుగుణాబాయి,శ్యామల,విజయకుమారి,సరోజన,రుక్కమ్మ, సుమత,లావణ్య, స్వప్న,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నాయకుడు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మంథని లింగయ్య బుధవారం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. వీరికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంథని లింగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీద్వారనే పేదవారికి న్యాయం జరుగుతుందని అర్హులైన వారందరికి దళితబంధు, బిసి బంధు, గృహలక్ష్మి పథకం వర్తించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, నాయకులు పేరవేన లింగయ్యయాదవ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## షాదీముబారక్ చెక్ అందించిన ఎమ్మెల్యే

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణానికి చెందిన సైనస్‌బేగంకు మంజూరైన షాదీముబారక్ చెక్కును బుధవారం ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు అందించారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన షాదీముబారక్ చెక్‌ను లబ్దిదారుని అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్‌సెల్‌జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మంథని మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్,మైనార్టీ నాయకులు ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై సిఐ సమీక్ష

మంథని - ప్రభాతవార్త

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరిరోజున నిర్వహించే నిమజ్జన కార్యక్రమం సాఫీగా జరిగే విధంగా అన్నివిధాల చర్యలు తీసుకుంటున్నామని మంథని సిఐ సతీష్ తెలిపారు. బుధవారం సిఐ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. నిమజ్జనం సమయంలో ఏలాంటి ఇబ్బందులు జరుగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎస్సై కిరణ్ మున్సిపల్ కమీషనర్, ఏఈ ఎలక్ట్రిసిటీ,ఎస్ఆండ్‌పిసి,, ఫిషరిస్, ఫైర్ శాఖ అధికారుల పాల్గొన్నారు.





# మహిళలకు రిజర్వేషన్ కేంద్రం అమోదించడం చారిత్రాత్మకం

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

మహిళలకు చట్ట సభల్లో 33శాతం రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్ర కెబినేట్ అమోదించడం చారిత్రాత్మక నిర్ణయమని బిజెపి నిజామాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ గుంటుక సదాశివ్, జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, ఎస్సి మోర్చా పట్టణాధ్యక్షుడు సుంకె ఆశోక్‌లు తెలిపారు. బుధవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భారతదేశ మహిళల తరుపున, తెలంగాణ రాష్ట్ర మహిళల తరుపున ప్రధాని మోడీకి, కేంద్రమంత్రి వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఖచ్చితంగా పార్లమెంట్ ఉభయ సభల్లో కూడా మహిళ రిజర్వేషన్ బిల్లు అమోదం పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును గతంలో మోదట పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది ఎన్‌డిఎ ప్రభుత్వమేనని వరుసగా 4సార్లు ప్రతిపాదించింది బిజెపినే అని బిల్లు అమలు చేసేది బిజెపియేనని తెలిపారు. గత పదిసం.ల్లో బిజెపి పార్టీ కమిటిల్లో 33శాతం రిజర్వేషన్‌ను అమలుచేసి తన చిత్తశుద్ధిని చాటిందన్నారు. 12 మంది కేంద్ర మంత్రులుగా, 8 మంది గవర్నర్‌లుగా నలుగురు మహిళలకు చోటు ఇచ్చింది మోడీ ప్రభుత్వమేనని తెలిపారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు పత్రాలు చింపి పారేసినపార్టీలతో అంటగడుతూ సొంత పార్టీలో ఏ ఒక్క కమిటి లో మహిళలకు స్థానం కల్పించని బిఆర్ఎస్ పార్టీ అసలు రంగు, ఎమ్మెల్సీ కవిత కథ ఇప్పుడు ఉభయ సభల్లో బిల్లుకు మద్దతు ఇచ్చేటప్పుడు బయట పడుతుందని తెలిపారు. కేవలం మహిళల ఓట్ల కోసం ఎజెండా పెట్టే ఐఎన్‌డిఐ కూటమి నిజంగా మహిళలకు సమ న్యాయం పట్ల చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోయే బిల్లుకు భేషరత్‌గా మద్దతు ఇవ్వాలన్నారు.

# అర్హులైన వారికి పథకాలు ఇవ్వాలని ఉరి వేసుకొని నిరసన

**బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్**

**నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిదిలో అర్హులకు దళితబంధు, బిసి బంధు, గృహలక్ష్మి పథకాలు అర్హులైన వారందరికీ అమలు చేయాలని బుధవారం నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయం ముందు బిఎస్పీ ఆధ్వర్యంలో ఉరి వేసుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిఎస్పీ జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ దళిత బంధు పథకంలో అన్ని విధాలా అర్హతలు ఉన్నవారికి ఇవ్వకుండా దళితబంధు, గృహలక్ష్మి, బిసిబంధుపథకాలను అధికార పార్టీకి మంజూరు చేశారని ఆరోపించారు. అర్హులైన వారికి కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేవలం అధికార పార్టీ వారి కోసమేఈ పథకాలను ప్రవేశపెట్టిందా అని ఆయన ప్రశ్నించారు. అర్హులైన వారికి దళితబంధు, గృహలక్ష్మి, బిసిబంధు పథకాలను అమలు చేయకుంటే బిఎస్పీఆధ్వర్యంలో ఎమె మ్మల్యే క్యాంప్ ఆఫీస్



ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో పట్టణ అధ్యక్షులు కర్రి సతీష్‌రెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు జీలకర్ర రామస్వామి, మండల అధ్యక్షులు తక్కెళ్ల నాగార్జున, గరిడేపల్లి మండల అద్యక్షులు అమరవరపు వెంకటేశ్వర్లు, అవిరెండ్ల గురవయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టపల్లి కృష్ణానది వద్ద కొనసాగుతున్న గణేష్ నిమజ్జనాలు

**మఠంపల్లి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

ప్రసిద్ది పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద పవిత్ర కృష్ణానదిలో గణేష్ నిమజ్జనాలు కొనసాగుతున్నాయని గణేష్ ఉత్సవాలలో భాగంగా 3వరోజైన బుధవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో గణేష్ విగ్రహాలు మట్టపల్లి కృష్ణానదిలో నిమజ్జనానికి తరలివచ్చాయి. విగ్రహాలను నిమజ్జనాలు చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. విగ్రహ నిమజ్జన కార్యక్రమంలో ముగ్గురు లేదా నలుగురు వ్యక్తులు మాత్రమే వెళ్ల విధంగా అనుమతిస్తున్నారు. మట్టపల్లి బ్రిడ్జి వద్ద నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు. అటు ఆంధ్ర నుండి ఇటు తెలంగాణ నుండి నిమజ్జనాలకు విగ్రహాలుపెద్ద సంఖ్యలో తరలివస్తున్నాయి. బుధవారం కోదాడ డిఎస్‌పి ప్రకాశ్, హుజూర్‌నగర్ సిఐ రామలింగారెడ్డి మట్టపల్లి కృష్ణానది బ్రిడ్జి వద్ద గణేష్ నిమజ్జనప్రదేశాన్ని సందర్శించి అక్కడ ఉన్న




సదుపాయాలను, ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. నిమజ్జన సమయంలో భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు.

## పత్తి పంటను ధ్వంసం ,చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

**ఆలేరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

పత్తి చేను పంటను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన సంఘటన బుధవారం రోజున వెలుగులోకి వచ్చింది. స్తానిక రైతు మాల్‌రెడ్డి దనమ్మ భర్త రాంరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆలేరు రెవెన్యూ శివారులో గల 1077 ఆ సర్వే నెంబర్‌లో రెండు ఎకరాల విస్తీర్ణంలో గత కొన్ని సంవత్సరాల నుండి పత్తి చేను సాగు చేస్తుండగా రాత్రి సుమారు 20 గుంటల భూమిలో పత్తి చేనును గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. సుమారుగా 50 వేల రూపాయలు నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్తానిక పోలీస్ స్టేషన్‌లో పిరాద్యుఉ చేయడం జరిగిందని చెప్పారు. దీనికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



## తాగునీటి బోరు ప్రారంభం

**నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని 5వ వార్డు ఎన్‌టిఆర్‌నగర్‌లో మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ.1,15,500లతో ఏర్పాటు చేసిన నూతన బోర్,పైప్‌లైన్‌ను మున్సిపల్ చైర మ్మన్ చందమల్ల జయబాబు, 5వ వార్డు కౌన్సిలర్ అలక సరితలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎన్‌టిఆర్‌నగర్‌లో ఎన్నో సంవత్సరాలుగా తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతుండగా గమనించి శాశ్వత పరిష్కారం కోసం దాత షేక్ హుస్సేన్ సహకారంతో బోర్ వేయించి మున్సిపల్ నిధులతో మోటార్ పైప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం బోరు దాత షేక్ హుస్సేన్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వి.శ్రీనివాసరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుర్రి వెంకటేశ్వర్లు, సిబ్బంది శివ, జానీ, మట్టయ్య, వెంకన్న, నాయకులు హుస్సేన్, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు



# ధర్మపురి వార్త

## గణపతి దేవుని ఆశీస్సులతో అందరు సంతోషంగా ఉండాలి

**మంథని - ప్రభాతవార్త**



గణపతి దేవుని ఆశీస్సులు అందరిపైన ఉండి సుఖసంతోషాలతో ఉండాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయుకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లోని వినాయకుని మండపంలో ఆయన వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా గణేష్ మండలికి ఆయన విరాళం అందించారు. ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి సహస్రనామ అర్చనలు



**మేళ్ళచెరువు సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

స్తానిక వాసవిభవన్ ఆవరణలో బుధవారం గణపతిస్వామివారి సహస్రనామ అర్చనలు, అభిషేకములు, శ్రీవాసవి మాత అమ్మవారికి కుంకుమార్చనలు, హారతులు, అన్నప్రసాద వితరణ, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. రాచమడుగు సాంబశివరావు ఇందిర, విజ్యాల కనకదుర్గ ప్రసాద్ లక్ష్మి, గజవెల్లి రమేష్ ప్రసన్న పీటలపై ఆశీనులు కాగా సుదర్శన ం ప్రసాదాచార్యులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద కోలాహలం...

**మఠంపల్లి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

గణేష్ ఉత్సవాలలో భాగంగా మండలవ్యాప్తంగా గణేష్ మండపాల వద్ద భక్తుల సందడితో కోలాహలం నెలకొంది. గణేష్ ఉత్సవాలలో మూడవరోజైన బుధవారం మండలకేంద్రంలోని దుర్గానగర్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. మండపాల వద్ద భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. , భజనలు, కోలాట ప్రదర్శనలు కన్నుల పండువగా జరుగుతునాన్నయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుర్దు కమ్మి భూముల సర్వే నివేదిక ప్రభుత్వానికి పంపేందుకు సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- రాయదండి శివారు కుర్దు కమ్మి భూముల సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కుర్దు కమ్మి భూముల సర్వే నివేదిక ప్రభుత్వానికి పంపేందుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం అంతర్గాం మండలంలోని రాయదండి గ్రామ శివారులో పర్యటించిన జిల్లా కలెక్టర్ కుర్దు కమ్మి భూముల సర్వే పనులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కుర్దు కమ్మి భూముల సర్వే పూర్తవుతున్న నేపథ్యంలో ప్రభుత్వానికి నివేదిక సమర్పించేందుకు సిద్ధం కవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆజామాబాద్ ఇండస్ట్రీయల్ పేరుతో అప్పటి నిజాం ప్రభుత్వం నామమాత్రపు ధరలకు సేకరించిన కుర్దు కమ్మి భూములను ప్రభుత్వం సర్వే చేస్తుందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు అసైన్ పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆరు దశాబ్దాల పెండింగ్ సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపిస్తుందని, పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేసి, అర్హులకు త్వరగా పట్టాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎడి సర్వే శ్రీనివాసులు, డిఐ గణపతి, సర్వేయర్ అశోక్, గిర్దవార్ రాజేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# రాజన్నను దర్శించుకున్న దేవాదాయ శాఖ జాయింట్ కమీషనర్ రామక్రిష్ణ



**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారినిబుధవారం రాష్ట్ర దేవాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమీషనర్ రామక్రిష్ణ దర్శించుకున్నారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకొని, గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం ఇవ్వగా, ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# జిల్లాస్థాయి ఆటల పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్






**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణ వివేకానంద మినీ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఆటల పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంత, ఇంచార్జీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ చుక్క నవీన్, డిఈవో జగన్‌మోహన్‌రెడ్డి, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ లక్ష్మీరాంనాయక్, డివైఎస్‌వో రవికుమార్, పిఈటిలు భాస్కర్‌రెడ్డి, విశ్వప్రసాద్, గంగాధర్, భూమేష్, జమున, అధికారులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెండింగ్ భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులతో కాళేశ్వరం మైనర్ కెనాల్స్, రైల్వే, ఆర్అండ్‌బి, నేషనల్ హైవేస్, సింగరేణిలకు చెందిన పెండింగ్‌లో ఉన్న భూసేకరణ విషయాలపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో మంథని ఆర్డీఓ హనుమ నాయక్, ఎస్‌డిటి యూనిట్ భూ సేకరణ, జిఎం ఆర్జీ 1, 2, 3లు, రామగుండం, అంతర్గాం తహశీల్దార్‌లు, కలెక్టరేట్ సెక్షన్ జి సెక్షన్ పర్యవేక్షకులు, సీనియర్ సహాయకులు సందీప్ తదితరులున్నారు.

# నియోజకవర్గ ప్రజలందరు సుభిక్షంగా ఉండాలి

- వినాయక మండపాలను దర్శించుకున్న చల్లా నారాయణ రెడ్డి



**కమాన్‌పూర్-ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గ ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని చల్లా నారాయణ రెడ్డి అన్నారు. కమాన్‌పూర్ మండలంలోని సుభాష్‌నగర్, హనుమాన్ నగర్, ఎస్సీ కాలనీ మరియు గుండారం గ్రామంలోని పలు వినాయక మండపాలను గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా యూత్ సభ్యుల ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసిన వినాయక మండపాలలోని గణనాథున్ని దర్శించుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పిఏసిఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలు, గొడ్డుగోదా సుభిక్షంగా ఉండాలి మనసార ఆ దేవున్ని వేడుకోని ఉత్సవ కమిటీ సభ్యులకు విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్‌లో ఎస్సీ, ఎస్టీ మహిళలకు

# రిజర్వేషన్ వాటా కల్పించాలి

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చట్ట సభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్లపై మహిళా బిల్లులో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మహిళకు రిజర్వేషన్ కోటా కల్పించాలని చిగురుమామిడి మండల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున జిల్లా కలెక్టర్‌కు మండల తహశీల్దార్ ఇప్ప నరేందర్ ద్వారా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ మాట్లాడుతూ మహిళలకు 33శాతం రిజర్వేషన్ మహిళా బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం ఆహ్వానించదగినదేనని, కానీ మహిళా బిల్లు రిజర్వేషన్‌లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మహిళలకు రిజర్వేషన్ వాటా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి గందె శిరీష, జిల్లా నాయకులు బుర్ర శ్రీనివాస్, కంది నాగరాజు, పెనుకుల తిరుపతి, గందె రమేష్, బత్తిని సత్తయ్య, రాణా ప్రతాప్‌సింగ్, ఎన్నం నీరజ్, అనుమోజు రాములు తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయాలను సందర్శించిన దేవాదాయ శాఖ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలో గల శ్రీ పొలాస్వేశ్వర స్వామి దేవాలయం పొలాస నందు గాలిగోపురం, గోశాల నిర్మాణ ప్లాన్ తయారు చేయుటకుగాను అదేవిధంగా జగిత్యాల పట్టణంలో మార్కెట్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆర్చ్‌గేట్, దేవాలయ మండప పునర్నిర్మాణం కోసం ప్లాన్ తయారు చేయుటకు, శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయం ధర్మశాల, వాణినగర్ దేవాలయం పునర్నిర్మాణం, దేవాలయ మండప నిర్మాణ ప్లాన్ ఇచ్చుటకు గాను దేవాదాయ శాఖ అసిస్టెంట్ స్థపతి వెంకటేశ్వర్లు బుధవారం సందర్శించారు. ఆయనతో పై ఆలయాల ఈవోపి వేణుగోపాల్, జూనియర్ అసిస్టెంట్లు రవి, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ ఆస్పత్రిలో అరుదైన ఆపరేషన్

- మహిళ కడుపులోని 5కేజీల 400 గ్రాముల ఫైబ్రాయిడ్ గడ్డ తొలగింపు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** దుబ్బాక ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు అరుదైన ఆపరేషన్ నిర్వహించి మహిళ కడుపులో ఉన్న ఫైబ్రాయిడ్ గడ్డను బుధవారం తొలగించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మహిళ గత పది రోజులుగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ దుబ్బాక ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు హేమ్రాజ్ సింగ్‌ను సంప్రదించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం మహిళ కడుపులో ఫైబ్రాయిడ్ గడ్డగా గుర్తించారు. వైద్య బృందం మహిళకు ఆపరేషన్ నిర్వహించి 5కేజీల 400గ్రాముల ఫైబ్రాయిడ్ గడ్డను తొలగించారు. ప్రస్తుతం మహిళ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యాధికారి హేమ్రాజ్ సింగ్ తెలిపారు. ఆరుదైన ఆపరేషన్ నిర్వహించిన వైద్యులకు కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపాయి.